



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
శనివారం 8 మార్చి 2025 పేజీలు 8




## ప్యాడిసన్‌పేటలో ఫ్రైడే డ్రైడే



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం 10వ వార్డు ప్యాడిసన్ పేట లో బాపట్ల పురపాలక సంఘం కమిషనర్ జి రఘునాథరెడ్డి ఆదేశానుసారం పురపాలక సిబ్బంది, మలేరియా అధికారి జూగుంట రాంబాబు ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ప్రజలను అవగాహన పరుస్తూ ర్యాలీగా వీధుల్లో తిరుగుతూ నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు గృహ పరిసరాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసర ప్రాంతంలో ఉపయోగములో లేని పాత టైర్ లు, పాత కూలర్ లు, తాగి పారేసిన కొబ్బరి బొండాలు, ఉపయోగములో లేని బావుల, నీటి తొట్టెల లో దోమల లార్వా అధికంగా ఉత్పత్తి అవుతుందని వాటిని గుర్తించి తొలగించాలని అన్నారు. వాటిని తొలగించడం ద్వారా తగు జాగ్రత్తలు పాటించి దోమకాటు ద్వారా వ్యాపించే వ్యాధుల నుండి రక్షణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసరావు, మెప్మా సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## తెలంగాణలో సత్తాచాటిన బాపట్ల శ్రీచైతన్య విద్యార్థి



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల శ్రీ చైతన్య పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి ఊరిబిండి విజయ్ కృష్ణ ఈనెల 1 నుండి 3 వరకు నల్గొండ జిల్లా ఎన్జీ కాలేజీలో జరిగిన 4వ సౌత్ జోన్ నేషనల్ షూటింగ్ బాల్ పోటీల్లో సత్తా చాటాడు. ఆంధ్రప్రదేశ్ తరపున జూనియర్స్ విభాగంలో పాల్గొని బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ విజయ మాధురి విద్యార్థి విజయ్ కృష్ణను మెడలు సర్టిఫికేట్ తో అభినందించారు. విజయ్ కృష్ణ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ విజయం పాఠశాలకు గర్వకారణం అని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలోనే ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు విజయ్ కృష్ణ కు అభినందనలు తెలియజేశారు.

## పరీక్ష కేంద్ర్రాన్ని తనిఖీ చేసిన ఏఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు. మార్చి 7 న శుక్రవారం బాపట్ల పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని అడిషనల్ ఎస్పీ స్వయంగా సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ మాల్ ప్రాక్టీస్ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, పరీక్ష పూర్తయిన తరువాత సీల్ వేసిన సమాధాన పత్రాలను తగిన ఎస్కార్ట్ తో సంబంధిత కార్యాలయాలకు చేర్చాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల పట్టణంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులను పరీక్షా కేంద్రాలలో విధులు నిర్వహించే అధికారులు సిబ్బందిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తున్నామన్నారు. సెల్ ఫోన్ లు, స్మార్ట్, డిజిటల్ వాచ్ లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు.

# పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. నరసాయపాలెం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల అభివృద్ధిపై అనుబంధ శాఖల అధికారులతో శుక్రవారం ఆయన స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యనభ్యసించే అవకాశాలను అధికారులు కల్పించాలని కలెక్టర్ చెప్పారు. నరసాయపాలెం గ్రామంలోని పమిడి అంకమ్మ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 350 మంది విద్యార్థులు విద్యానభ్యశిస్తున్నారని చెప్పారు. ఇప్పటివరకు మరుగుదొడ్లు లేక విద్యార్థులు సామాజిక అవసరాలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. యుద్ధ ప్రాతిపదికన ఆ పాఠశాలలో రూ.3.5 లక్షలతో ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్నారు.అలాగే 24 మరుగుదొడ్లు నిర్మించేలా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ కు దస్త్రం పంపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంత రాజు, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసి నాగిరెడ్డి, పంచాయతీ రాజ్ ఇంచార్జ్ ఎస్ఈ గౌడిపేరి రతన్ బాబు, పాఠశాల ప్రధానాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



బాపట్ల, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల బాపట్ల వారి ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం నేషనల్ సర్వీస్ స్కీమ్ లో భాగంగా రేటూరు అప్పాపురం గ్రామాలలో నాలుగవ రోజు రేటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ డి డి స్మిత్ ఆదేశాలతో బాపట్ల ఏరియా వైద్యశాల డాక్టర్ ఎం భరత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రేటూరు గ్రామ సర్పంచ్ షేక్ సైదా చేతుల మీదగా ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో మొత్తం 15 మంది వ్యవసాయ ఇంజనీరింగ్ విద్యార్థులు రేటూరు అప్పాపురం గ్రామస్తులు పాల్గొని రక్తాన్ని దానంగా ఇచ్చారు. రక్తదాన కార్యక్రమం అనంతరం రేటూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన క్విజ్ పోటీలను నిర్వహించారు. 7, 8, 9 తరగతి బాలిక విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై కూడా అవగాహన కల్పించడం జరిగింది. రేటూరు అప్పాపురం గ్రామ రైతులకు హైడ్రోపోనిక్స్ అనే ఆధునిక వ్యవసాయ పద్ధతిని మట్టి లేకుండా మొక్కలు పెంచుట అనే కార్యక్రమం గురించి వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు డాక్టర్ డి విజయ్ కుమార్ కే లావణ్య పిడి వెంకటేశ్వర్లు టీచింగ్ అసోసియేట్ శేషారెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్టీ వర్గానికి చెందిన బాలికకు న్యాయం జరగాలి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: అత్యాచారానికి గురైన ఎస్టి సామాజిక వర్గానికి చెందిన బాలికకు న్యాయం జరగాలని ఏపీ ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొడ్డు బసవ కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. నగరం మండల కేంద్రంలో ఎరుకల (ఎస్టీ) సామాజిక వర్గానికి చెందిన ఏడో తరగతి చదువుకుంటున్న 11 సంవత్సరాల బాలికను ఇంటర్మీడియట్ చదువుతున్న బాలుడు (18) అత్యాచారానికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాష్ట్ర ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన నేతలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు చెరుకుపల్లి స్టేషన్లో కలిసి అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్టీ సామాజిక వర్గ నేతలు డీఎస్పీని కోరారు. ఈ సందర్భంగా చెరుకుపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అభం శుభం తెలియని 11 సంవత్సరాల ఇరుకుల సామాజిక వర్గానికి చెందిన బాలి కను అత్యాచారం చేయటం అత్యంత దుర్మార్గపు చర్య అని ఆయన అన్నారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా రాష్ట్ర ఎరుకుల సంఘం అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

# సమాజంలో మహిళలే కీలకం



రేపల్లె, మేజర్‌న్యూస్: సమాజానికి మహిళలలే జీవనాధారం అని శ్రీ ఏబీఆర్ కళాశాల రేపల్లె ప్రిన్సిపల్ డాక్టర్ టిసి రవిచంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సమాజంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తూ సమజాభివృద్ధికి ఎంతగానో అభివృద్ధి పరుస్తున్నారని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ కోటేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు అని రంగాలలో తమ ప్రతిభను ఘనంగా నిర్వహిస్తూ ఆర్థిక స్వావలంబన సాధించుకుంటూ ముందంజలో ఉన్నారని విద్యార్థులు కూడా అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని సూచించారు. ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ కే భాస్కర్ రావు మాట్లాడుతూ ప్రతి మహిళా కుటుంబం తో పాటు సమాజం కోసం కృషి చేస్తున్నరని తెలిపారు. మహిళా సాధికారత విభాగం కన్వీనర్ సుభాషిని 2025 మహిళా దినోత్సవం థీమును వివరించారు .ఈ కార్యక్రమంలో విద్యార్థిని లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు లేని సమాజాన్ని ఊహించలేం



రేపల్లే, మేజర్‌న్యూస్: మహిళలు లేని సమాజాన్ని ఊహించలేమని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు రాసంశెట్టి మహేష్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పార్టీ కార్యాలయంలో వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళలు లేకపోతే సమాజం అంధకారమవుతుందని అన్నారు. కుటుంబంలో స్త్రీ అనేక విధాలుగా పురుషులకు సేవలు అందిస్తుందని కొనియాడారు. తల్లిగా, చెల్లిగా, అక్కగా, భార్యగా కుటుంబ బాధ్యతలను చక్కదిద్దుతూ పురుషులకు విశేషమైన సేవలందిస్తున్న మహనీయురాలని కొనియాడారు. మహిళలు ఎక్కడైతే పూజించబడతారో అక్కడ సిరిసంపదలు వర్ధిల్లుతాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారతను సాధించే దిశగా అనేక సంక్షేమ పథకాలను అందజేస్తూ మహిళలను మహారాణులను చేయాలనే సంకల్పంతో పని చేస్తున్నారని చెప్పారు. మహిళల పురోగతికి అనుసరించాల్సిన వ్యూహాలు, వనరులు, ఆర్థిక మూలాలను గుర్తించి విస్తృతంగా, వేగంగా అమలు చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మలిశెట్టి సాయి , లీగల్ సెల్ నాయకులు మెండు సుబ్బారావు, సురేష్, మహిళలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి భట్టిప్రోలు మండలం రాచూరు గ్రామానికి చెందిన మల్లెల వజ్రకిరణ్ లివర్ సంబధిత వ్యాధితో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసుకున్నారు.చికిత్స కోసం అయిన బిల్లు ను వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు రూపంలో మల్లెల వజ్రకిరణ్ కు రూ 1,00,182 లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారికి చెక్కు రూపం లో వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఆనందబాబు శుక్రవారం అందించారు.

## విద్యార్థులకు ప్రతిభ ఉంటే అపారమైన అవకాశాలు



నగరం, మేజర్‌న్యూస్ : లక్ష్య సాధనకు నిరంతర కృషి పట్టుదల రెండు కళ్ళులాంటివని, అలాంటి ప్రతిభ ఉన్న విద్యార్థులకు అపారమైన అవకాశాలు ఎదురు చూస్తున్నాయని స్థానిక ఎంఇఓ జి. వీరాంజనేయులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్దవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వార్షికోత్సవానికి ప్రధానోపాధ్యాయుడు కె. బదరీనారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధులుగా పాల్గొన్న వీరాంజనేయులు, ఐలవరం జడ్‌పి హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు ఎం. మోహనరావులు మాట్లాడుతూ పరీక్షల సమయంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, కష్టపడి చదివి జీవితాలను సుఖమయం చేసికో వాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. కార్యక్రమం లో సర్పంచ్ హరేరామ్, ఎస్ఎంసి చైర్మ న్ సుబ్బారావు, ఉపాధ్యాయులు నెహ్రూ, అనురాధ, సుదర్శన్, లక్ష్మణరావు, రాజ్యలక్ష్మి, భాస్కరరావు, గ్రామస్తులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ ఉచిత వైద్య శిబిరం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని భారతీయ స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపుకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ షేక్ ఆదాం పాల్గొని మెడికల్ క్యాంపును ప్రారంభించారు. క్యాంపు నందు భారతీయ స్టేట్ బ్యాంక్ కస్టమర్లు సుమారు వందమంది పాల్గొని శుక్రవారం ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ స్టేట్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ రామారావు, డాక్టర్ అయేషా, వైద్య సిబ్బంది, బ్యాంకు ఉద్యోగస్తులు, కస్టమర్లు పాల్గొన్నారు.





# సీఎం పర్యటనకు సర్వం సిద్ధం

- నేడు చంద్రబాబు నాయుడు మార్కాపురానికి రాక
- అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ ద్వారా పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట భద్రత
- హెలీప్యాడ్, సభా స్థలి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అన్సారియా, ఎస్పీ దామోదర్
- ముఖ్యమంత్రి కాన్వాయ్ ట్రయల్ రన్

మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ మహిళల దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు మార్కాపురం వస్తున్న నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. శుక్రవారం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్, అధికారులు కలిసి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ నిర్వహించి అన్ని భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. దీనిలో భాగంగా అధికారులు ముఖ్య మంత్రి హెలికాప్టరు దిగేందుకు హెలిప్యాడ్ ప్రాంతాన్ని, అక్కడ జరుగుతున్న భద్రత ఏర్పాట్లు పరిశీలించి మిగిలిన ఏర్పాటులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఎస్‌జీ కాన్వాయ్‌కి సంబంధించిన రూట్‌ను పరిశీలించారు. హెలిప్యాడ్ ప్రదేశం, సభా వేదిక, కార్యకర్తల సమావేశం ప్రదేశాన్ని మరియు చుట్టూ ఉన్న ప్రాంతాన్ని, మహిళలు లోపలకి వచ్చే, పోయే మార్గములు, వివిఐపి, విఐపి వాహనాల పార్కింగ్ స్థలములు వద్ద బందోబస్తు, భద్రత ఏర్పాటులను సమీక్షించి అధికారులకు పలు సూచనలు తెలిపారు. మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలు హాజరవుతున్నందువలన గట్టి బందోబస్తు ఏర్పాటుచేయాలని, అధికారులు, ముఖ్య నాయకుల వాహనాలకు ఇతరుల వాహనాలకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. వారి వెంట జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వర రావు, ఎస్ఎస్‌జీ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, ఎస్ఎస్‌జీ డిఎస్పీ పోతురాజు, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, కనిగిరి డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్, స్‌బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, మార్కాపురం సీఐ సుబ్బారావు, సీఐలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహిళా లోకానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు: ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మహిళా లోకానికి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలను పత్రికా ప్రకనట ద్వారా తెలియజేశారు.1908లో న్యూయార్కులో తక్కువ పని గంటలు, మెరుగైన జీతం, ఓటు హక్కు డిమాండ్లతో 15వేల మంది మహిళలు మొదటగా కార్మిక ఉద్యమం నిర్వహించారు. మహిళా దినోత్సవాన్ని అంతర్జాతీయంగా నిర్వహించాలనే ప్రతిపాదన మొదట చేసింది క్లారా జెట్కిన్ అనే మహిళ. 1910లో జరిగిన అంతర్జాతీయ మహిళల సదస్సు దీన్ని ఆమోదించింది. 1917 మార్చి 8న పీటర్స్ బర్గ్‌లో జరిపిన మొదటి మహిళ దినోత్సవం నాటి నుండి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రపంచమంతటా జరుపుకుంటున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజక, సాంస్కృతిక తదితర అన్ని రంగాలలో స్త్రీల సమాన భాగ స్వామ్యంతో సంపూర్ణ మహిళా సాధికారిత సాధనకు పురుషులుకూడా పాటు పడాలని కోరుచూ, ఈ మహిళా దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకోవాలని ప్రకాశం జిల్లా ప్రజలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# 9న అంతర్జాతీయ మహిళా దినోత్సవ కరపత్రాలు ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆలిండియా కళా రంగం, పద్మశ్రీ ఘంటసాల స్వరాంజలి సంగీత సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 9వ తేదీ ఆదివారం స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రంలో విశిష్ట సేవలు అందించిన మహిళ మణులకు ఆత్మీయసత్కారం, సినీసంగీత విభావరి కార్యక్రమం సాయంత్రం 4 గంటల నుండి ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్ర ఆవిష్కరణ స్థానిక ఘంటసాల స్వరాంజలి కార్యాలయంలో అధ్యక్షులు డాక్టర్ చల్ల నాగేశ్వరమ్మ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ కోశాధికారి చల్ల బాలకొండయ్య, ఆల్ ఇండియా కళా రంగం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆములూరి మనోహర్, మాజీ మహిళా కమిషన్ సభ్యురాలు తమ్మిశెట్టి రమాదేవి, ధనలక్ష్మి, సుధారాణి, పవన్ పాల్గొన్నారు.

# ప్రతి మహిళా ఒకశక్తిగా ఎదగాలి




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: ప్రతి మహిళా ఒక శక్తిగా ఎదగాలని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హనుమంతునిపాడు మండ లం ఎంపీపీ గాయం సావిత్రి, మండల మహిళా అధ్యక్షురాలు కస్తాల బేబీ మహి ళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డగా పుట్టి, కూతురిగా, చెల్లిగా, అక్కగా, భార్యగా, తల్లిగా అనేక పాత్రలు పోషిస్తూ.. నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ అనేక ఉన్నత పదవులకు గౌరవాన్ని తీసుకువస్తున్నారని చెప్పారు. నేల నుండి నింగి వరకు మహిళలు సత్తా చాటుతూనే ఉన్నారన్నారు. మా భర్తలు అందించిన ప్రోత్సాహంతోనే రాజకీయాల్లో ఇరువురూ రాణించామని పేర్కొన్నారు. ప్రతి మహిళ అన్నిట్లో అన్నీ రంగాల్లో రాణించాలని, ప్రతి ఒక్కరూ మహిళా దినోత్సవాన్ని సంతోషంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# 14న పిఠాపురానికి తరలిరావాలి

## 12వ జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

## ఒంగోలు జనసేన కార్పొరేటర్లు పిలుపు, పోస్టర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 14వ తేదీన పిఠాపురంలో జరగబోయే 12వ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభకు జిల్లా నుండి భారీగా జనసైనికులు తరలివచ్చిన విజయవంతం చేయాలని ఒంగోలు జనసేన కార్పొరేటర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సారథ్యంలో ఒంగోలులోని ఆయన నివాసంలో జనసేన పార్టీ కార్పొరేటర్లు, నాయకులు, వీర మహిళలు ఆధ్వర్యంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ముందుగా అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుండి జనం కోసం జనంలోనే ఉంటూ ఎన్నో అపజయాలను ఎదుర్కొంటూ నేడు విజయతీరాలకు చేరిందన్నారు. దేశంలోనే ఎక్కడ కనివిని రీతిలో 2024 ఎన్నికల్లో జనసేన సత్తా ఎంటో చూపించిందన్నారు. పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నేడు ఉప ముఖ్యమంత్రి హోదాలో పిఠాపురంలో ఈనెల 14వ తేదీన జరగనున్న 12వ పార్టీ ఆవిర్భావ వేడుకకు ఉమ్మడి ప్రకాశం జిల్లావ్యాప్తంగా జనసైనికులు, కార్యకర్తలు, వీర మహిళలు తరలివచ్చి విజయవంతం చేయాలని కార్పొరేటర్లు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు, కార్పొరేటర్ మలగా రమేష్, డిప్యూటీ మేయర్ వెలనాటి మాదవరావు, కార్పొరేటర్లు ఈదర వెంకట సురేష్ బాబు, యనమదల నాగరాజు, నీలంరాజు సరోజ, తాడి కృష్ణలత, గోపాలరెడ్డి,గోలి లక్ష్మి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, నరహరి సాంబయ్య, పోకల నరేంద్ర, గంధం నరేష్, భూపతి రమేష్, పోకల వేణు, శేషగిరి, పోకల హనుమంతరావు, గోలి తిరుపతిరావు, నాగేశ్వరరావు, రాఘవ, అజిజ్, ప్రభాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.




# కుట్టుమిషన్ల పంపిణీలో కూడా కుల వివక్షేతేనా: నీలం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మహిళా దినోత్సవం రోజు లక్ష మంది మహిళలకు టైలరింగ్ పనిలో శిక్షణను ప్రారంభిస్తున్న కూటమి ప్రభుత్వం, ఎస్సీ ఎస్టీ మహిళలకు శిక్షణలో అవకాశం కల్పించకపోవడం కుల వివక్షేనని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ స్వయం ఉపాధి కోసం రాష్ట్రంలో లక్షమంది బిసి, ఈడబ్ల్యూఎస్, కాపు మహిళలకు 255 కోట్ల రూపాయలతో ప్రభుత్వం శిక్షణ ఇస్తుందన్నారు. శిక్షణ అనంతరం బిసి, ఈడబ్ల్యూఎస్, కాపు మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లను కూడా ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో జగన్ ప్రభుత్వం సంక్షేమానికి పాతర వేసిందని, తాము అధికారంలోకి వస్తే ఇంటింటికి సంక్షేమ పథకాలు అందిస్తామని టిడిపి బిజెపి జనసేన పార్టీలు ఉమ్మడి మేనిఫెస్టోలో ప్రకటించాయన్నారు. బీసీ సంక్షేమానికి 23,260 కోట్లు, సాంఘిక సంక్షేమ శాఖకు 10,909 కోట్లు,ఈడబ్ల్యూఎస్ సంక్షేమానికి 10,619 కోట్లు, ఆర్యవైశ్య కార్పొరేషన్కు 515.95 కోట్లు, బ్రాహ్మణ కార్పొరేషన్ కు 323.73 కోట్లు, ఈబీసీ కార్పొరేషన్ కు-860.46 కోట్లు, కమ్మ కార్పొరేషన్-1,637.52 కోట్లు, కాపు కార్పొరేషన్-4,672.55 కోట్లు, క్షత్రియ కార్పొరేషన్-248.25 కోట్లు, రెడ్డి కార్పొరేషను 1,881.54 కోట్లు కేటాయించారన్నారు. కూటమి ప్రభుత్వ పనితీరుని ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో స్పందిస్తారని, ప్రభుత్వ పథకాల అమలులో ఎస్సీ ఎస్టీల పట్ల కొనసాగుతున్న వివక్షతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫుల్ స్టాప్ పెట్టాలని నాగేంద్ర డిమాండ్ చేశారు.

# 27న గన్నవరంలో బహిరంగ సభ

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన మాదిగ రాజకీయ నాయకులు మాదిగ సంఘాలు ప్రతినిధుల రౌండ్ టేబుల్ సమావేశం శుక్రవారం జరిగింది. ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాట్ల డానియల్ మాదిగ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన రాజు రంజన్ నియమించిన ఏక సభ్య కమిషన్ ప్రభుత్వానికి త్వరలో నివేదిక సమర్పించాలని ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ తీర్మానం ప్రవేశపెట్టాలని ఏప్రిల్ నెలలో వర్గీకరణ అమల్లోకి తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రాలో మాలల కంటే మాదిగలు తక్కువగా ఉన్నారని మాల నాయకులు ప్రభుత్వాలకు తప్పుడు సంకేతాలు ఇస్తున్నారు పలు జిల్లాలలో మాదిగలను మాలలుగా నమోదు చేశారు కులాల దోపిడీకి ప్రభుత్వం అడ్డుకట్ట వేసేందుకు అన్ని జిల్లాల కలెక్టర్లకి తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కోరారు. ఈ కార్యక్రమంలో చాట్లా జాన్ మాదిగ గొట్టం పాపయ్య మాదిగ గుడిపాటి బాబు మాదిగ దాసరి ఏబు, మార్కాపురం డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ నెంబర్ భూదాల గురువయ్య మాదిగ, పుప్పాల అనిల్ కుమార్ మాదిగ, కువ్వారపు చిన్న మాదిగ, మోహన్ మాదిగ, పుల్లయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.


ONGOLE MUNICIPAL CORPORATION

E-Procurement Tender Notice No. - 519 to 528/2024-25, Dt. 07-03-2025

| | | 519 to 520 / 2024-25 | 521 to 523 / 2024-25 | 524 to 528 / 2024-25 |
|---|---|---|---|---|
| 1. | Number of Works | 2 | 3 | 5 |
| 2. | Total value of works | Rs. 20.00 Lakhs | Rs. 16.43 Lakhs | Rs. 490.34 Lakhs |
| 3. | Download Start Time | 08.03.2025 @4.00 PM | 08.03.2025 @ 4.00 PM | 08.03.2025 @ 4.00 PM |
| 4. | Download End Time | 12.03.2025 @ 4.00 PM | 15.03.2025 @ 4.00 PM | 24.03.2025@10.30 AM |

For Details "www.apeprocurement.gov.in, Ph. : 98499 06599

Executive Engineer,
Ongole Municipal Corporation.

# శాసనాలు, నాటి పాలక తార్కాణాలు భద్రపరచాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: మోటుపల్లి ప్రాచీన ప్రాశస్త్యాన్ని వెలుగులోకి తెస్తూ పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. మోటుపల్లి గ్రామం, మ్యూజియం నిర్మాణం, వీరభద్ర స్వామి దేవస్థానం అభివృద్ధికమిటీ సమావేశం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం జరిగింది. కాకతీయులనాటి అభయ శాసనాలను తెలుగులో అనువదిస్తున్నామని కలెక్టర్ చెప్పారు. ఇప్పటికే పురావస్తు శాఖ పరిశోధకులు, శాసనాల పరిశోధకుల ద్వారా ఆ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. మూడు శాసనాలలోని తాత్పర్యం ప్రజలందరికీ అర్థమయ్యేలా సాధారణ తెలుగు భాషలోకి అనువదిస్తూ రాళ్లపై చెక్కిస్తున్నా మన్నారు. ప్రాచీన కాలం నాటి ఓడరేవు, సముద్రంపై జరిగే వర్తకం, వాటి వివరాలను ప్రజల ముందుకు తీసుకురావడమే లక్ష్యం అన్నారు. ప్రాచీన వైభవం తెచ్చేలా ఆలయం అభివృద్ధి చేస్తామన్నారు. కోదండ`రామ దేవాలయానికి సమీపంలోని 5.8 ఎకరాల భూమి ని ఆలయానికి కేటాయించాలన్నారు. ఆ భూమికి సంబంధించిన దస్త్రాలు, వివరాలను సిసిఎల్‌ఏ కు నివేదించాలన్నారు. ప్రస్తుతం ఆక్రమణలో ఉన్న ఆ భూమిని ఆక్రమణల నుండి వేరు చేయాలన్నారు. చినగంజాం మండలంలోని ఆ గ్రామంలో తుపాను షెల్టర్ ఎదురుగా ఉన్న 4.5 ఎకరాల ఖాళీ భూమిని విచారించాలన్నారు. సమీపంలోని 10.9 ఎకరాల భూమి ని కోదండరామ స్వామి దేవాలయానికి కేటాయించే అంశంపై దృష్టి సారించాలన్నారు. 100 ఎకరాల పరిధిలోని బయోడైవర్సిటీ భూమిని పరిశీలించాల న్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సూర్యప్రకాశరావు, శాసనాల పరిశోధకులు డాక్టర్ బి రమేష్ చంద్రబాబు, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల సంస్థ అధ్యక్షులు డాక్టర్ పిసి సాయిబాబు పాల్గొన్నారు.

# కృషి పట్టుదలతోనే విజయం సాధ్యం



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల వైఏ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గీతా సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ మురళి కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి కృషి పట్టుదల ప్రణాళికతోనే విజయాలు సాధించే అవకాశం ఉందని చెప్పారు. అనంతరం అనే భాగాల్లో ముందంజలో నిలుస్తున్న 15 మంది విద్యార్థులకు సంస్థ తరుపున దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు నాగ వీరభద్ర చారి, కళాశాల ప్రిన్సిపల్ మురళి, ఏకాంబరేశ్వర రావు, బ్రహ్మారెడ్డి, రాధాకృష్ణ, శివకుమార్, నారాయణ, హరిహరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జనరిక్ మెడికల్ స్టోర్‌ను ప్రారంభించిన కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: జనరిక్ మెడికల్ షాపులపై ప్రజలకు ఉన్న అపోహలను తొలగించుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక టీచర్స్ కాలనీ లో ప్రధానమంత్రి భారతీయ జన ఔషధ పరియోజన మందుల షాపును జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన జనరిక్ మెడికల్ షాపుల్లో మందులు కొనుగోలు చేసి 50 శాతం ఖర్చులు తగ్గించుకోవచ్చునని ఆయన అన్నారు. భారతదేశంలో ఫార్మా సూటికల్ కంపెనీలు, పరిశోధన కేంద్రాలు ప్రైవేట్ రంగాలన్నారు. అందువల్ల మందులు తయారీ, పరిశోధన హక్కులు ఫార్మ సూటికల్ కంపెనీలు కలిగి ఉన్నాయన్నారు. ఫార్మాసూటికల్ ప్రైవేట్ కంపెనీలు పేటెంట్ హక్కులు ఉన్నంతకాలం వారు అధిక ధరలకు మందులను విక్రయిస్తున్నారన్నారు. మందులు తయారీపై కంపెనీలకు కాలపరిమితి ముగిసిన తర్వాత జనరిక్ మందుల షాపులు వాటిని తక్కువ ధరకు ప్రజలకు విక్రయిస్తున్నారన్నారు. జనరిక్ మందుల షాపుల్లో కూడా ప్రైవేట్ మందుల షాపుల్లో విక్రయించే మందుల లాగా ఉంటాయని వాటిల్లో ఎలాంటి తేడాలు ఉండవని ప్రజలందరి విషయాన్ని గమనించాలని ఆయన తెలియజేశారు. జనరిక్ మందుల షాపుల్లో దీర్ఘకాలిక వ్యాధులతో షుగర్, బీపీ, కిడ్నీ సమస్యలు, క్యాన్సర్ వంటి రోగాలకు ఎక్కువ శాతం మందులు వినియోగించవలసి ఉంటుందని వాటి ధరలు కూడా ఎక్కువగా ఉంటాయని ప్రజలు జనరిక్ మెడికల్ షాపుల్లో తక్కువ ధరకు కొనుగోలు చేసుకుని ఖర్చులను తగ్గించుకోవచ్చునని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రంపై రైతులకు అవగాహన



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాగొల్లు గ్రామ సచివాలయంలో రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రంపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహశీల్దార్ వి.లావణ్య, మండల ప్రత్యేకాధికారి ఎం.వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయాధికారిణి బి.తిరుమల జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తేమ 17 శాతం ఉంటే ప్రతి రైతు ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుం దని,75 కిలోల బస్తా 1740 ధర ప్రభుత్వమే నిర్ణయిం చిందని,గన్ని బ్యాగ్స్,రవాణా, కాటా కూలి మొత్తం ప్రభు త్వమే భరిస్తుందని తెలిపారు.ప్రతి రైతు ఈ క్రాప్ ఈ కే వైసీ చేయించుకుంటేనే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అ మ్ముటకు అర్హులని,రైతు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద తమ ధాన్యం కొనుగోలుకు షెడ్యూల్ తీసుకోవాలని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారు ధాన్యాన్ని కొనుగోలు చేసి మండలానికి ట్యాగ్ అయినా మిల్లులకు పంపించుట జరుగుతుందన్నారు. రైతు అమ్మిన 48 గంటల్లో తమ ఖాతాల్లోకి నగదు జమ అవుతుందని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.





# వైకాపాను వీడి తెదేపాలోకి సర్పంచ్ చేరిక





- కూటమి పాలనపై విశ్వాసానికి నిదర్శనమే చేరికలు
- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో 50 కుటుంబాలు చేరిక
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్‌సాగర్



దర్శి, ముండ్లమూరు మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసే వైకాపాను వీడి టిడిపిలో చేరుతున్నట్లు సర్పంచ్ కర్ణా సుబ్బులు తెలిపారు. మండలంలోని రామచంద్రాపురం గ్రామ సర్పంచ్ కర్ణ సుబ్బులు దర్శి నియోజకవర్గ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ ఆధ్వర్యంలో శుక్రవారం చేరారు. అదే విధంగా ముండ్లమూరు మండలం కెల్లంపల్లి పంచాయతీలోని పలుకురాళ్ళ తాండావాసులు 35 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపి లోకి చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ 9 నెలల కూటమి పాలనపై ప్రజల్లో ఉన్న విశ్వాసానికి నిదర్శనమని, వైసీపీ నేతలు చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు సారథ్యంలో 9 నెలల పాలనలో అనేక అద్భుతాలు సృష్టించారన్నారు. అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న రాష్ట్రానికి ప్రజలందరూ జేజేలు పలుకుతున్నారన్నారు. వైసీపీని వీడిన వారిలో గ్రామ సర్పంచ్ కర్ణ సుబ్బులు, కర్ణ వెంకటేశ్వర్లు, కర్ణ దుర్గాప్ర సాద్, బుడంగుంట్ల ఆంజనేయులు, బుడంగుంట్ల నారాయణ, కర్ణ మల్లిక, నాగినేని శారద, నాగినేని సత్య నారాయణ, చింతకాల రామయ్య, బుడంగుంట్ల మాల కొండయ్య 15 కుటుంబాలు టిడిపిలోకి చేరారు. ఈ కార్యక్రమంలో దర్శి నగరపంచాయితీ ఛైర్మన్ నారపుశె ట్టి పిచ్చయ్య, టిడిపి సీనియర్ నాయకులు శేఖర్ పం తులు, మునగా శ్రీను, ఒంగోలు పార్లమెంటు ఉపాధ్య క్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, రామచంద్రాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు రాజమహేంద్రవరపు పిచ్చయ్యలు పాల్గొన్నారు.





**కెల్లంపల్లి పంచాయతీలో 35 కుటుంబాలు**

ముండ్లమూరు మండలం కెల్లంపల్లి పంచాయతీ పలుకురాళ్ళతాండాకు చెందిన 35 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలోకి చేరారు. తెదేపాలోకి చేరిన వారిలో రమామత్ బాబునాయక్, జాన్‌వత్తు బాబు నాయక్, భూకాన సోమ్లానాయక్, పాలితీయ పెద్ద సుందర్ నాయక్, వాంకాడ వత్తు స్వామినాయక్, జానావత్తు మిత్ర నాయక్, రామావత్తు బాలు నాయక్ ఏ. సాంబయ్య, బి.శ్రీనివాసు నాయక్, ఎం.నరేష్ నాయక్ 35 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ ఎంపిపి మందలపు వెంకట్రామయ్య, మాజీ జడ్పిటీసీ కొక్కెర నాగరాజు, సందడి సుబ్బారావులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆవిర్భావ పోస్టర్ ఆవిష్కరణ



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయిపేట జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కన్వీనర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు సమక్షంలో శుక్రవారం ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్‌పై మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడంపై జనసేన పార్టీ తరపున ఖండిస్తున్నామని, మీ అద్వాన పాలనలో ప్రజలు విసిగిపోయి జరిగిన ఎన్నికల్లో డబల్ డిజిట్‌కే పరిమితం చేశారని, నీ ప్రవర్తన మార్చుకోకుంటే సింగిల్ డిజిట్ కే పరిమితం అవ్వడం ఖాయమని అన్నారు. కొణిదల నాగబాబు ఎమ్మెల్సీగా రాబోతున్న సందర్భంగా వైఎస్ ఆర్సిపి ఆచితూచి అడుగులు మంచిదని, అసెంబ్లీలో వీలైతే ప్రజల కోసం మాత్రమే మాట్లాడడం మీ పార్టీకి మేలని జగన్‌కు హితావు పలికారు. రాబోయే కాలంలో జనసేన మరింత బలోపేతం చేయటానికి జనసేన నాయకులు, వీర మహిళలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పార్టీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దేశాయిపేట జనసేన పార్టీ ఆర్ కే నాయుడు, పసుపులేటి సాయి కుమార్, తోట అశోక్ చక్రవర్తి, గొర్ల రఘురాం, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ చేనేత వికాస విభాగ ఉపాధ్యక్షులు, పింజల సంతోష్, బూడిద వరహాల రావు, నుతక్కి రాకేష్, గంటా సూర్య తేజ, చెరుకూరి లోకేష్, వయల రవి, ప్రసాద్, జనసేన వీర మహిళ కారంపూడి పద్మినీ, జనసేన పార్టీ చేనేత వికాస విభాగ ఉపాధ్యక్షురాలు బూడిద సౌజన్య పాల్గొన్నారు.






# ఉద్యోగులకు అండగా దామచర్ల: దామచర్ల నాగసత్యలత

**ఎన్జీవో మహిళా సంఘం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

**పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం**

**మహిళా అధికారులకు ఆత్మీయ సత్కారం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఏపి ఎన్జీవో అసోసియేషన్ ప్రకాశం జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలో ఒంగోలులోని ఎన్జీవో హోంలో ఘనంగా నిర్వహించారు. మహిళా విభాగం అధ్యక్షురాలు కుంచాల కోటేశ్వరమ్మ సభాధ్యక్షురాలుగా వ్యవహరించారు. జిల్లా కన్వీనర్ సి.హెచ్ శిరీష కార్యక్రమానికి ఆహ్వానం పలుకగా ముఖ్యఅతిథులుగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ సతీమణి దామచర్ల సత్యలతలు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు తమ సమస్యలు చెప్పుకొన్నపుడే వారి సమస్యలు పరిష్కారం అవుతాయి అని, మహిళలు ఎప్పుడూ సమస్యను బయటకు చెప్పే తత్వాన్ని అలవరచుకోవాలని చెప్పారు. ఉద్యోగులు ఇంతమంది ఒక చోట చేరి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం అభినందనీయం అని తెలిపారు. ఉద్యోగులకు ఎప్పుడూ ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ అండగా ఉంటారని తెలిపారు. విశిష్ట అతిథులుగా హాజరైన ఉప రవాణా శాఖ అధికారి ఆర్. సుశీల మాట్లాడుతూ ప్రతి మగవాని వెనుక మహిళ ఎలా ఉంటుందో అలానే మహిళ వెనుక కూడా పురుషులు ఉంటారన్నది సత్యం అని తెలియజేశారు. మరో గౌరవ అతిథి ఆయుష్ శాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ జి. పద్మజాతి మాట్లాడుతూ నేడు ప్రకాశం జిల్లాలో ఉద్యోగినులు అందరూ ఇంత ఐక్యంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకోవడం అభినందనీయం అన్నారు. మరొక విశిష్ట అతిథి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిపాలనాధికారి గీతా లక్ష్మి మాట్లాడుతూ మహిళ ఆర్థికంగా పటిష్టంగా ఉంటే సాధికారిత సాధ్యమవుతుంది అన్నారు. ఏపియన్‌జిఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కే. శరత్ బాబు మాట్లాడుతూ ధైర్యంగా సమస్యలను ప్రశ్నించినపుడు మాత్రమే సమస్యకూ పరిష్కారం దొరుకతుందని లేకపోతే బానిసల లా బ్రతకాలి అని అన్నారు. ఎన్జీవో భవన నిర్మాణానికి ఒంగోలు శాసనసభ్యులు చేసిన సహాయాన్ని ఎప్పటికీ మర్చి పోలేమని తెలిపారు ఏపియన్‌జిఓ అసోసియేషన్ రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ పి.మాధవి, అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఆర్‌సిహెచ్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఐఖ్య మాత్యంతో తమ సమస్యలు పర్కరించు కోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపి యన్‌జిజిఓ అసోసియేషన్ జిల్లా సహద్యాక్షులు యం. వేంకటేశ్వర రావు, జిల్లా కోశాధికారి కె. శివ కుమార్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బి. ఏడుకొండలు ఒంగోలు పట్టణ అధ్యక్షులు కొత్తపల్లి మంజేష్, కార్యదర్శి షేక్.మాగ్దుం షరీఫ్, ఉపాధ్యక్షురాలు రత్న రాణి, సంయుక్త కార్యదర్శి నారాయణమ్మ, మహిళా విభాగం నాయకులు షమ్మీ, కృష్ణ వేణి, రాజేశ్వరి, జ్యోతి, లావణ్య, అలేఖ్య, జయమ్మ, కళావతి, తులసీ, కవిత, పద్మజ, సుగుణ రాణి, సంపూర్ణమ్మ, ప్రణతి, మల్లిక, అశ్వని, అంజనీ దేవి, కిరణ్మయి, జిల్లా నాయకులు బి. కృష్ణ కిషోర్, ప్రసన్నాంజనేయ రాజు, రవితేజ, మోమిన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు. గత మూడు రోజులుగా మహిళా ఉద్యోగినులకు ఘనంగా జరిగిన ఆటల పోటీల్లో గెలుపొందిన ఉద్యోగులకు బహుమతి ప్రదానం ముఖ్య అతిథులు దామచర్ల నాగ సత్యలత చేతుల మీదగా బహుమతి ప్రదానం చేశారు.

# మద్దిపాడు ఏఎంసి ఛైర్మన్ పదవి 'కాట్రగడ్డ రమణయ్య'కే

**సమర్ధవంత నేతకు కట్టబెట్టేందుకు గ్రీన్‌సిగ్నల్**

**ఎమ్మెల్యే బిఎన్‌తో పాటు జిల్లా పార్టీ పెద్దలు సముఖుత**

**నలభై ఏళ్ళుగా విలువలతో కూడిన రాజకీయం ఆయన సొంతం**

**టిడిపికి అడ్డాగా చీమకుర్తి పట్టణాన్ని మార్చిన సీనియర్ నేత**

**మద్దిపాడు ఏఎంసి ఛైర్మన్ పదవి వరించనుండటంతో క్యాడర్‌లో జోష్**



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి చీమకుర్తి టిడిపి సీనియర్ లీడర్ కాట్రగడ్డ రమణయ్యను వరించనుంది. చీమకుర్తి పట్టణానికి చెందిన కాట్రగడ్డ రమణయ్య నలభై ఏళ్లుగా టిడిపికి ఎనలేని సేవలు అందిస్తున్నారు. చీమకుర్తి పట్టణ టిడిపిలో తిరుగులేని నేతగా ఎదిగారు. చీమకుర్తి అంటే కాట్రగడ్డకు అడ్డాగా మారిపోయింది. అన్నివర్గాల్లో మంచి పేరును సంపాదించు కున్నారు. పార్టీ కోసం కష్టపడిన వారిని టిడిపి అధిష్టానం ఎప్పటికి మరిచిపోదన్న విధానాన్ని మరోసారి కాట్రగడ్డ విషయంలో రుజువుకానుంది. త్వరలో నామినేటెడ్ పదవుల భర్తీ విషయం కూటమి ప్రభుత్వం తెరమీదకు తీసుకురావడంతో ఆశావాహుల్లో ఉత్సాహం ఊపందుకుంది. ఈ క్రమంలోనే మద్దిపాడు ఏఎంసి ఛైర్మన్ పదవి విషయంలో కాట్రగడ్డ పేరును పరిశీలనలోకి తీసుకున్నారు. ఏఎంసి ఛైర్మన్‌కి అర్హుడనే భావనలో జిల్లా పార్టీ పెద్దలు ఆలోచనలో ఉన్నారు. త్వరలో అధిష్టానం భర్తీ చేయనున్న నామినేటెడ్ పదవుల విషయంలో మద్దిపాడు ఏఎంసి ఛైర్మన్ పదవి కాట్రగడ్డకే అనే విషయం పార్టీ వర్గాల్లో విస్తృతంగా చర్చ నడుస్తుంది. స్థానిక శాసన సభ్యులు బిఎన్ విజయ కుమార్‌తో పాటు మిగిలిన పార్టీ పెద్దలు సముఖత వ్యక్తపరుస్తున్నారు. 40 ఏళ్లుగా పార్టీని నమ్ముకుని కష్టపడిన కాట్రగడ్డకు మద్దిపాడు ఏఎంసి ఛైర్మన్ పదవిని కట్టబెట్టి పార్టీ రుణం తీర్చుకోనుందని చీమకుర్తి పట్టణ పార్టీ క్యాడర్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# మహిళలు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**పోలీస్‌శాఖ మహిళ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎస్పీ ఏఆర్ దామోదర్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ ఆస్టర్ రమేష్, కిమ్స్, ఒమెగా కాన్సర్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో జిల్లా పోలీస్ కళ్యాణ మండపంలో మహిళా పోలీసు సిబ్బంది, డిపిఓ మహిళా సిబ్బంది, సచివాలయ మహిళా పోలీసులు, మహిళలు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో పలు విభాగాలకు చెందిన నిపుణ డాక్టర్లు మహిళలకు పలు వైద్య పరీక్షలు నిర్వహించి, తగిన చికిత్స చేసి మెడిసిన్ అందించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మార్చి 1వ తేది నుండి 7 వరకు మహిళా సాధికార వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, ఈ మహిళా సాధికార వారోత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల విద్యార్థినులకు ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు, చిత్ర లేఖన పోటీలు, విద్యార్థిలకు సెల్ఫ్ డిఫెన్సె, మెడికల్ క్యాంపు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. మహిళలు ఈఅవకాశాన్ని ఉపయోగించుకొని ఇక్కడ ఉన్నటువంటి డాక్టర్లకు చూపించుకుని వారికున్న ఆరోగ్య సమస్యలను తగ్గించుకోవాలని సూచించారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటుకు కృషి చేసిన పోలీసు అధికారులకు, డాక్టర్లకు, పోలీస్ సిబ్బందికి ఎస్పీ అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, ఆర్ఐ సీతారామిరెడ్డి, పోలీస్ యూనిట్ డాక్టర్ భానుమతి, డాక్టర్లు జె.థేరాజ్, లావణ్య, శ్యామ సుందరి, శిల్ప, ప్రియాంక, మహమ్మద్ జహంగీర్ సుల్తాన్, ఆనంద్ యాదవ్, హైందవి, ప్రియదర్శిని, కిరణ్ కుమార్ రెడ్డి, రామాంజనేయులు, ప్రవీణ, శుభశ్రీ, వారి సిబ్బంది పాల్గొన్నారు.

# దేవండ్ల మురళికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

**జిల్లా వడ్డెర సంఘు అధ్యక్షులు శ్రీనివాస్**

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి కార్యకర్తగా పార్టీకి సేవ చేసి పార్టీ పటిష్టతకు నిరంతరం కృషి చేసిన రాయలసీమ ప్రాంతానికి చెందిన వడ్డెర సంఘు నాయకులు వడ్డెర సంగం ఫెడరేషన్ మాజీ అధ్యక్షులు దేవండ్ల మురళికి ఎమ్మెల్సీ పదవిని తప్పనిసరిగా ఇవ్వాలని ప్రకాశం జిల్లా వడ్డెర సంఘు అధ్యక్షులు తిరుపతి శ్రీనివాసరావు విజ్ఞప్తిచేశారు. గురువారం త్రిపురాంతకంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి కూడా పార్టీని నమ్ముకున్న సామాజిక వర్గానికి ఈ విధంగానైనా పదవి ఇచ్చి వడ్డెరలకు న్యాయం చేసినట్లు అవుతుందని ఈవిషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల8న మార్కాపురం రానున్న సందర్భంగా వడ్డెర సామాజిక వర్గం ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేస్తామని శ్రీనివాసరావు అన్నారు.



## 14న కలెక్టరేట్ ప్రాంగణంలో అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణ



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు నాయుడుపాలెంలో ఈ నెల 14న ఒంగోలులోని ప్రకాశం భవనం ప్రాంగణంలో జరగనున్న డా.బి.ఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఆహ్వాన పత్రికను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈదర విజయబాబుతో పాటు నాయకులు శుక్రవారం తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని దళిత ఉద్యోగుల సంఘం నాయకులు ఆహ్వానించారు.

## కుల వృత్తి సంఘాలతో సమావేశం



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశం మందిరం నందు కుల వృత్తి సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులతో ఆదరణ-3 పథకమునకు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశము నందు ఆదరణ -3 ద్వారా ప్రభుత్వం వారు నిర్దేశించిన కుల వృత్తులకు సంబంధించిన కొన్ని పనిముట్ల గురించి, ఆదరణ 3 పథకం గురించి వివరించారు. కులవృత్తి సంఘాల ద్వారా వారి కులవృత్తులకు కావలసిన వివిధ రకముల పనిముట్ల వివరాలు తెలుసుకొని పంచాయితీ కార్యదర్శుల ద్వారా అందజేయాలన్నారు. ఈ సమావేశంలో యంపిడిఓ దేవసేనకుమారి అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, కులవృత్తి సంఘాల వారు పాల్గొన్నారు.

## 9న శ్రీదుర్గాదేవి 13వ వార్షికోత్సవం



దర్శి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ అద్దంకి రోడ్డు ఎన్ఎస్పి కాలనీలో వెలసీఉన్న శ్రీ దుర్గాదేవి దేవస్థానములో ఈనెల 9వ తేదీ ఆదివారం శ్రీదుర్గాదేవి 13వ వార్షికోత్సవంను జయప్రదం చేయాలని దుర్గాదేవి ఆలయ అర్చకులు బాల కృష్ణమాచార్యులు స్వామి, దుర్గాదేవి ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో కోరారు. వార్షికోత్సవం సందర్భంగా తొమ్మిదవ తేదీ ఉదయము 5 గంటలకు పంచామృతాభిషే కములు, ఉదయం 9 గంటలకు భజన కార్యక్రమం, మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన వితరణ, సాయంత్రం 6 గంటలకు మహిళల కోలాటం, పాటకచేరిలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని ఆలయ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులందరూ హాజరై దుర్గమ్మ అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కమిటీ కోరారు. అనంతరం జి.వెంకటేశ్వర్లు, ధర్మపత్ని శ్రీదేవి, కుమార్తెలు శ్రీ సాయి వెంకట నాగ వర్ధిని, గురువాసిని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల పరిధిలోని మూడు ఫీడర్ల పరిధిలో పలు గ్రామాలలో శనివారం విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏ ఈ.ఎం శాంతకుమారి శుక్రవారం తెలిపారు. వేమవరం,సూరేపల్లి, కోనేటిపురం,పల్లికోన, రాచూరు, ఆళ్ళ మూడి, గ్రామాలలో మరియు పెదపులివర్రు ఫీడర్ పరిధిలోని పెద్దపులివర్రు, గొరిగిపూడి,ఓలేరు గ్రామాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం గం 2 ల వరకు విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని ఆమె తెలిపారు.

# రైతు విశిష్ట సంఖ్యతో బహుళ ప్రయోజనాలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: రైతు విశిష్ట సంఖ్యతో బహుళ ప్రయోజనాలు చేకూరుతాయని రైతులు తమ పేర్ల నమోదుకు సన్నద్ధం కావాలని తాసిల్దార్ టి.సంజీవరావు, మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాదరావు అన్నారు. మండలంలోని రామభద్రపురం గ్రామంలో రైతు విశిష్ట సంఖ్య నమోదుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ప్రసాదరావు మాట్లాడుతూ రైతు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం ద్వారా నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి నమోదు చేయడం జరుగుతుందని రైతులందరూ తమ ఆధార్, పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్‌కు నమోదైన ఫోన్ నెంబర్‌తో హాజరై రైతు విశిష్ట నమోదు సంఖ్యను పొందాలని తెలిపారు. దీని ద్వారా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాలు, వడ్డీ లేని రుణాలు, ప్రభుత్వ రాయితీలతో విత్తనాలు, యంత్రాలు, యంత్ర పరికరాలు తదితర వాటిని పొందే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ప్రతి గ్రామంలోని రైతు సేవా కేంద్రాలలో కూడా గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా విశిష్ట సంఖ్య నమోదు చేయడం జరుగుతుందని ఇప్పటికే మండలంలో 6000 మంది రైతులు విశిష్ట సంఖ్యను పొంది ఉన్నారని, మిగతా రైతులకు కూడా తమ పేర్లను నమోదు చేసుకుని ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను పొందడానికి అర్హతలు పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రీసర్వే డిటి ప్రశాంత్, సర్వేయర్ మల్లికార్జున రావు, రెవెన్యూ కార్యదర్శి రమణారెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు సుమ, రైతులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

## జగతికి మూలాధారం మహిళలే



దర్శి, మేజర్‌న్యూస్: జగతికి మహిళలే మూలదారం అని మహిళ లేనిదే సృష్టి లేదని మానవత సంస్థ చైర్మన్ దేవత వర ప్రసాద్ అన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పోతవరంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, యు. టి. ఎఫ్ సీనియర్ నాయకులు, దర్శి మానవత సంస్థ అధ్యక్షులు ధనిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధులుగా దర్శి మానవత సంస్థ చైర్మన్ దేవతి వరప్రసాద్, సంస్థ డైరెక్టర్స్ రాజకేశవరెడ్డి, ఎస్.ఎన్.సిహెచ్ సుబ్బారావు, రోషారావు పాల్గొన్నారు. నలుగురు మహిళా ఉపాధ్యాయినిలు, హెల్త్ డిపార్ట్మెంట్ నుండి ఒకరు అంగన్వాడీ టీచర్,ఇద్దరు సచివాలయం ఉద్యోగినిలను ఎంపిక చేసుకొని వారిని సన్మానించారు. ముందుగా దర్శి మానవత సంస్థ చైర్మన్, డైరెక్టర్స్‌తో సరస్వతి మాత విగ్రహానికి, సావిత్రి బాయి పూలె పటము, ఝాన్సీ లక్ష్మి పటములకు పూలమాల వేసి మహిళా లోకానికి జేజేలు పలికారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ జగతికి మహిళ మూలధారం అని మహిళ లేనిదే ఈ సృష్టి లేదని నవీన కాలంలో అంతటా మహిళలల పాత్ర ఉన్నదని, మహిళలు చదివి లోకాన్ని ఉద్ధరించాలని మహిళా లోకానికి పిలుపు ఇచ్చారు. ప్రతి బాలిక చదువులో రాణించాలని ఆకాంశిస్తు ప్రసంగించారు. పిల్లలకు బహుమతులు, చాకెట్లు పంపిణి చేశారు.

# సంజీవని వృద్ధాశ్రమానికి 25 కేజీల బియ్యం, బెడ్స్ పంపిణీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని సంజీవనీ అనాధ వృద్ధాశ్రమం వారికి యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ సభ్యుల సొంత నిధులతో 25 కేజీల రైస్ ప్యాకెట్, బ్రెడ్స్ పంపిణి చేయటం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షులు పగిడి వేణుగోపాల్ మాట్లాడుతూ ఆపద కష్టాల్లో బాధల్లో ఎవరు లేరు అని మదన పడుతున్న వారిని గుర్తించి గుర్తిరిగి మా సంస్థ సభ్యుల సొంత నిధులతో తోచిన రీతిలో చేయూత అందిస్తున్నామన్నారు. సమాజ సేవలో నిజమైన ఆనందం సంతోషం కలుగుతుంది. మా సంస్థ సభ్యుల సొంత నిధులతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ప్రతి ఒక్కరు తోటి వారికి తోచిన రీతిలో సహాయం చేస్తూ ఉండాలని కోరారు.ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులు రాజశేఖర్ సంస్థ సభ్యులను చేపడుతున్న సేవా కార్యక్రమా లను అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో సంస్థ సభ్యులు రత్నం, నాగరాజు, శ్రీనివాసులు, సమీర్, శ్రీనివాసులు, నాయబ్, భార్గవ్, సిద్ధయ్య పాల్గొన్నారు.

# మహిళాభివృద్ధితోనే సమాజాభివృద్ధి సాధ్యం



అద్దంకి, మేజర్‌న్యూస్: మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యపడుతుందని మండల విద్యాశాఖ అధికారి బూదాటి సుధాకర్ రావు అన్నారు. హెల్ప్ స్వచ్ఛంద సంస్థ, మహిళ శిశు సంక్షేమ శాఖ, బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మలన సమీకృత వ్యూహం (దిశా) దాట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అద్దంకి మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో అంగన్వాడీ కార్యకర్తల తో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అద్దంకి మండల విద్యాశాఖ అధికారి బి సుధాకర్ రావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళలు అభివృద్ధి చెందిన నాడే సమాజం అభివృద్ధి చెందుతుందని మహిళల పట్ల బాలికల పట్ల వివక్షత చూపించకూడదని పేర్కొన్నారు. సిడిపిఓ కృష్ణకుమారి మాట్లాడుతూ మహిళలు బాలికల పట్ల వివక్షతలేని సమాజాన్ని రూపొందించడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మహిళలపై దాడులు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని అన్నారు. హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి.సాగర్ మాట్లాడుతూ మహిళలు విద్యా, వ్యాపార, రాజకీయ రంగాలలో రాణించాలని వారికి తగిన ప్రోత్సాహం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మహిళలు ఆర్థికంగా ఎదిగినట్లయితే ఆ సమాజం ఉన్నత స్థాయికి వెళుతుందన్నారు.

# తూర్పుకోడిగుడ్లపాడులో టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ దారపనేని కొండబాబు సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు సభ్యత్వ కార్డులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వంద రూపాయలు చెల్లించి టిడిపి సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాద బీమా ఐదు లక్షలు వర్తిస్తుందన్నారు. సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి చనిపోయిన రోజే అంత్యక్రియలకు పది వేలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు దారపనేని మాధవరావు, దారపనేని నరేంద్ర బాబు, హరిబాబు, మాధవ, గడ్డం శేషాద్రి పాల్గొన్నారు.

## ఎంపి మాగుంటని కలసిన టిడిపి నాయకులు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు యంపి మాగుంట శ్రీనివాసరెడ్డిని మండల టిడిపి నాయకులు శుక్రవారం కలిశారు. యంపి మాగుంట శ్రీనివాస రెడ్డి బైపాస్ సర్జరీ చేయించుకొని చెన్నైలో తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. యంపిని టిడిపి నాయకులు కొర్రపాటి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ కాటూరి గురవయ్య, టిడిపి రాష్ట్ర మహిళ ఆర్గనైజషన్ సెక్రటరీ రాయపాటి సీతమ్మ తదితరులు కలసి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో హెూమాలు, విశేష పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీదేవిభూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం విగ్రహ ప్రతిష్ట పూజల సందర్భంగా రెండవరోజు శుక్రవారం వివిధ రకాల పూజలు హెూమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఉభయదాతలచే విష్వక్సేన పూజ, పుణ్యాహవ చనం,పంచగవ్య ఆరాధనం, పంచగవ్య ప్రాశనం, వాస్తుహెూమం, ఆకల్మషహెూమం, అక్షున్మోచనం, పంచగవ్యాది వాసం పూజలు నిర్వహించి అనంతరం హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, అగ్నిప్రతిష్టాపనం, కుంభసాధనం, కుంభ ఆరాధన, హెూమపూజలు నిర్వహించి కర్పూరహారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలు, గ్రామస్థులు పలువురు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి



దర్శి, మేజర్‌న్యూస్: మహిళలు అన్ని రంగాలలో ముందుడాలని శంకరాపురం గ్రామ సర్పంచ్ కూరపాటి మహేశ్వరీ నారాయణ స్వామి అన్నారు. శంకరాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళాదినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కూరపాటి మహేశ్వరీ మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్థిలో హక్కు కల్పించారని అన్నారు. నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలు ఆర్థికంగా ఏదేగేందుకు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశారని అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ కూరపాటి మహేశ్వరీ, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ మాధవిలత, పేరెంట్ కమిటీ చైర్మన్ జాల అంజలి, సచివాలయం హెల్త్ అసిస్టెంట్ శశికళ, మహిళా పోలీస్, అంగన్వాడీ టీచర్ అజితాని ఘనంగా సన్మానించారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో న్యాయవాది వరికూటికి స్థానం

### క్రౌడ్ మేనేజ్మెంట్ కమిటీలో స్థానం కల్పించిన అధిష్టానం



పొదిలి, మేజర్ న్యూస్: ఈనెల14వ తేదీన పిఠాపురంలో నిర్వహించే జనసేన ఆవిర్భావ సభ నిర్వహణ కమిటీల్లో దర్శి నియోజకవర్గం నుండి జనసేన నాయకులు, ప్రముఖ న్యాయవాది వరికూటి నాగరాజు పేరును పార్టీ ప్రకటించింది. పార్టీ నిర్వహించిన అంతర్గత సమీక్షల కమిటీల్లో వరికూటి నాగరాజు సేవలను వినియోగించుకునే విధంగా క్రౌడ్ మేనేజ్మెంట్ కమిటీలో న్యాయవాది వరికూటి నాగరాజుకు స్థానం కల్పించింది. ఇప్పటికే ప్రకాశం జిల్లా నుండి బాలినేని శ్రీనివాసరెడ్డి, కంది రవిశంకర్, ఆమంచి స్వాములు, రాయపాటి అరుణల పేర్లను ప్రకటించిన జనసేన పార్టీ అధిష్టానం తాజాగా న్యాయవాది వరికూటి నాగరాజుకు క్రౌడ్ మేనేజ్మెంట్ కమిటీలో స్థానం కల్పిస్తూ జనసేన కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.

## వైవిని మర్యాదపూర్వకంగా కలసిన పేరం



పొదిలి, మేజర్న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్, రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డిని తాడేపల్లి లోని ఆయన నివాసంలో పొదిలి మండల జెసిఎస్ కన్వీనర్ , పేరం పాపిరెడ్డి చారిటబుల్ చైర్మన్ పేరం సుభాష్ చంద్రబోస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో వైకాపా పార్టీ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదని భవిష్యత్తు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దేనని భరోసానిచ్చారు.

## జనసేన ఉపాధ్యక్షులు మహేందర్రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన జహీర్



పొదిలి, మేజర్ న్యూస్: జనసేన పార్టీ ఉపాధ్య క్షులు తిరుమల తిరుపతి బోర్డు డైరెక్టర్ మహేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం భగత్ సింగ్ యూని యన్ నాయకులు, జనసేన పార్టీ నాయకులు హల్చల్జహీర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూలమాలలు వేసి, బొకే అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వేయి కాంతులతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## నేడు, రేపు పన్నులు చెల్లించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు

### మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య

చీమకుర్తి, మేజరన్యూస్: 2024-25వ ఆర్థిక సంవత్సరానికి చీమకుర్తి మున్సిపాలిటీకి చెల్లించవలసిన ఇంటి పన్నులు , కుళాయి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు చెల్లించుటకు నేడు, రేపు(శనివారం ఆదివారం) చీమకుర్తి మున్సిపాలిటీ కార్యాలయం నందు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. కావున పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కొని చీమకుర్తి మున్సిపాలిటీకి చెల్లించవలసిన ఇంటి పన్నులు, కుళాయి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు చెల్లించి చీమకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడవలసిందిగా మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# వెలిగొండ ప్రాజక్ట్పై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్



ఒంగోలు, మేజర్న్యూస్: ముఖ్యమంత్రి జిల్లాలోని మార్కాపురం పర్యటన సందర్భంగా జిల్లా పశ్చిమ ప్రాంతప్రజల జీవనాడి పూల సుబ్బయ్య వెలిగొండ ప్రజక్ట్కు బడ్జెట్ లో అవస రమైన నిధులు కేటాంచని నేపథ్యంలో వెలిగొండ ప్రజక్ట్ పై స్పష్టమైన ప్రకటన చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యం.యల్ నారాయణ డిమాండ్ చేశారు. తక్కువ ఖర్చుతో ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలోని కరువు పిడిత ప్రాంతాల అభివృద్ధికి ప్రజలు అన్నివిధాల ప్రయాజనం చేర్చే వెలిగొండ ప్రజక్ట్ ను పూర్తిచేయడం ప్రభుత్వ బాధ్యత అని నారాయణ తెలిపారు. కాని ముఖ్యమంత్రి పర్యటన వివరాలలో వెలిగొండ సందర్శన లేదు. కాని జిల్లా మంత్రి డోలా బాల వీరాంజనేయులు తన ప్రకటనలో వెలిగొండ టన్నల్ను ముఖ్యమంత్రి సందర్శిస్తారని ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో జిల్లా అభివృద్ధిపై ప్రజలకు స్పష్టతన ఇవ్వాలని కోరారు. అందుకు జిల్లా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మస్తాన్వలికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ అభినందనలు

### ప్రపంచ సంస్కృతి, పర్యావరణ పరిరక్షణ కమిషన్ జాతీయ సభ్యుడిగా పదవి



తాళ్లూరు, మేజర్న్యూస్: ఇండియా లోనే మొట్ట మొదటి సారి ఏంతో ఉన్నతమైన ఆలోచనతో స్థాపించిన దక్కన్ క్లాప్ ఇండియాస్ ఫస్ట్ పెయింటింగ్ కమ్ వాటర్ ప్రూఫింగ్ సర్వీస్ ఏంతో మంది ప్రజలకు మేలు చేస్తుంది అని, ఇంత తక్కువ వయసులో ఇంత మంచి ఆలోచనతో సర్వీస్ ఇవ్వటం దేశానికి గర్వకారణం అని మస్తాన్ వలి లాంటివారు ఈ దేశ యువతకు స్పూర్తి అని కొనియాడారు, నిజమైన నాయకత్వ పటిమతో దేశ అభివృద్ధికి ఉపయోగ పడే ఉన్నతమైనా ఆలోచ నతో సర్వీస్ ఇస్తున్నారు, ఇలాగే మరిన్ని ఉన్నతమైన, గొప్ప ఆలోచ నలతో దేశ అభివృద్ధికి తోడ్పడాలని హృదయపూర్వకంగా అభినందిస్తు అప్రిసియేషన్ సర్టిఫికెట్ 5వ తారీకున ప్రధాన మంత్రి సంగ్రహాలై న్యూఢిల్లీలో అందించారు. అయితే మస్తాన్ వలి స్థాపించిన దక్కన్ క్లాప్ సంస్థ భారత దేశంలోనే టాప్ 100 యంఎస్యంఇ కంపెనీలలో ఒక కంపెనీగా అవార్డు దక్కించుకుంది. ఈ వరల్డ్ కల్చర్ అండ్ ఎన్విరాన్ మెంట్ ప్రొటెక్షన్ కమీషన్ ఇన్నోవేటివ్ ఎంటర్ ప్రెన్యూర్ క్యాటగిరీ లో గౌరమైన డాక్టరేట్ పట్టాను, నేషనల్ మెంబర్ ఆఫ్ వరల్డ్ కల్చర్ అండ్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ కమీషన్ పదవీని ఈ నేల 5వ తారీఖున ఢిల్లీ నెహ్రూ ఆడిటోరియంలో అందించారు. పేద కుటుంబంలో పుట్టి గంగవరం నుండి వెళ్లి, కష్టపడి, పట్టుదలతో పనిచేసి దేశ ప్రదాని మనుసు గెలుచుకున్న మస్తాన్ వలికి గ్రామ పెద్దలు, పారిశ్రామిక వేత్తలు, వ్యాపార వేతలు, కుటుంబ సబ్యులు అందరూ హర్షం వ్యక్తం చేసి అభినందిస్తున్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత

### ఆదరణ3 అవగాహనలో డివిఎల్ డిఓ శ్రీనివాసరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్న్యూస్: మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు డివిజనల్ అభివృద్ధి అధికారి కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల ముఖ్యనాయకులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామైఖ్య సంఘం ప్రతినిధులకు వెనుకబడిన తరగతుల సంఘాల నాయకులకు కులవృత్తుల సంఘాల ప్రతినిధులకు ఆదరణ పథకం3పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డివిజనల్ పంచాయతీ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం ఆదరణ పథకం కింద వెనుకబడిన తరగతుల మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లపై శిక్షణ ఇచ్చి తరువాత ప్రభుత్వం ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేసి మహిళలు స్వతహాగా ఆర్థికాభివృద్ధి చెందడానికి ప్రత్యేకంగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఆదరణ పథకం సద్వినియోగం చేసుకునేలా తెలియజేసి ఆసక్తి గల వారిని ప్రోత్సహించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కృషిచేయాలని సూచించారు. డివిఎల్డిఓ కె.శ్రీనివాసరెడ్డి,ఎంపిడిఓ ఎల్.బ్రహ్మయ్య, మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, సర్పంచ్ శ్రీరాంపద్మావతి, నాయకులు ఎన్.సి.మాల కొండయ్య, ఉపసర్పంచ్ పి.నరసయ్య, మండల తెలుగుయువత ప్రధానకార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డి, పోకల రవిచంద్ర, జె.లక్ష్మీదేవి, బత్తుల వెంకటాద్రి, పలువురు నాయకులు, పంచాయతీ కార్య దర్శులు, గ్రామైఖ్య మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



సి.ఎస్.పురం, మేజర్న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న 83మంది విద్యార్థులకు పాఠశాలకు చెందిన పూర్వవిద్యార్థి, విశ్రాంత ఉపాధ్యాయుడు టి.ఐ.ప్రతాప్ కుమార్ ప్యాడ్లు,పెన్నులు ఇతర స్టడీమెటీరియల్ అందజేశారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు అందజేశారు. అనంతరం దాత ప్రతాప్కుమార్ మాట్లాడుతూ పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచి మంచి ఫలితాలు సాధించాలని అదే విధంగా ఎటువంటి భయాందోళనకు గురికాకుండా బాగాచదువుకుని పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని సూచించి విద్యార్థులకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందజేసిన విశ్రాంత ఉపాధ్యాయుడు ప్రతాప్ కుమార్కు పాఠశాల తరపున సిబ్బంది ప్రత్యేక అభినందన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## జిజిహెచ్లో మహిళా దినోత్సవ వేడుకలు

ఒంగోలు, మేజర్న్యూస్: ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని రిమ్స్ వైద్యశాలలో జీజీహెచ్ సూపరిండెంట్, సీనియర్ డాక్టర్ టీ.జమునను, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మానవత స్వచ్ఛంద సేవాసంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసరెడ్డిని టెలికాన్ఫరెన్స్లో జీజీహెచ్ మహిళా సిబ్బంది అందరికీ ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జీజీహెచ్ సూపరిండెంట్ డాక్టర్ టి.జమునతో ప్రత్యేకంగా మాట్లాడారు. అందరికీ ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నీ విభాగాలకు సంబంధించిన మహిళలు పాల్గొన్నారు. 'వైద్యో నారాయణాహరి'అని, వైద్యులు దేవుడితో సమానమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబరు, మానవత స్వచ్ఛంద సేవాసంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి ముఖ్యంగా మహిళా డాక్టర్లనూ, సమాజంలో మహిళల పాత్రనూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎఓ, సీసీ రజనీకాంత్ పాల్గొన్నారు.

## సహనానికి ప్రతిరూపం మహిళ

### స్టేట్ బ్యాంక్ మహిళా దినోత్సవ వేడుకలు



పామూరు, మేజర్న్యూస్: సహనానికి ప్రతిరూపం మహిళ అని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పామూరు బ్యాంక్ మేనేజర్ అమురు వెంకటేశ్వర్లు అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్టేట్ బ్యాంక్ ఆవరణంలో మహిళలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. భారతీయ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలలో వైద్యులు దీక్షితులు పాల్గొని మహిళలకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది అనుమల రవి, జిలాని, వీరబ్రహ్మం, ఎస్.సురేంద్రరెడ్డి, కె.సాయి కిరణ్, ఆంజనేయులు, బ్యాంకు సిబ్బంది, వైద్య సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## మహిళలు ఉన్నతంగా ఎదగాలి: డీఎస్పీ



చీరాల, మేజర్న్యూస్: మండల పరిధిలోని చీరాల అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిఇసి కాలేజ్ క్యాంపస్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చీరాల డిఎస్పీ మహమ్మద్ మొయిన్ హాజరై విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో మహిళలు ప్రథమస్థానంలో ఉన్నారని వారందరినీ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు చక్కగా చదివి మంచి ఉద్యోగాలలో స్థిరపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ట్రైని డి.ఎస్.పి, సీఐ శేషగిరిరావు, ఎస్ఐ చంద్రశేఖర్ పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.



స్వాగతం.. సుస్వాగతం
అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా నేడు
మార్కాపురం నియోజకవర్గానికి
విచ్చేస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి,
నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు,
మహిళలకు, ప్రజలకు స్వాగతం... సుస్వాగతం
తిరుమలశెట్టి వెంకటేష్
టిడిపి యువనాయకులు, కంభాలపాడు
ఆవులూరి కోటేష్పనాయుడు
తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కంభాలపాడు




జననేతకు స్వాగతం.. సుస్వాగతం
అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా నేడు
మార్కాపురం నియోజకవర్గానికి
విచ్చేస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి,
నాయకులకు, కార్యకర్తలకు,
అభిమానులకు,
మహిళలకు, ప్రజలకు
స్వాగతం... సుస్వాగతం
దోర్నాల అంజిరెడ్డి
టిడిపి మండల యువ నాయకులు,
జువ్వలేరు గ్రామం, పొదిలి (మం)




స్వాగతం.. సుస్వాగతం
అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా నేడు
మార్కాపురం నియోజకవర్గానికి
విచ్చేస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి,
నాయకులకు, కార్యకర్తలకు,
అభిమానులకు,
మహిళలకు, ప్రజలకు
స్వాగతం... సుస్వాగతం
బాదం రవి
ఎన్.ఆర్.ఐ. టిడిపి ఐర్లాండ్
మార్కాపురం నియోజకవర్గ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి




స్వాగతం.. సుస్వాగతం
అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా నేడు
మార్కాపురం నియోజకవర్గానికి
విచ్చేస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి,
నాయకులకు, కార్యకర్తలకు,
అభిమానులకు,
మహిళలకు, ప్రజలకు
స్వాగతం... సుస్వాగతం
ఒగ్గు వెంకట్రామయ్య
పొదిలి శివాలయం సేవకుడు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి సన్నాహాలు



బాపట్ల మేజర్ న్యూస్: నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రేపల్లెలో ఘనంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించడానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పెద్ద ఎత్తున రేపల్లె ఎం.సీ.ఏ హాల్ లో నిర్వహించ డానికి అవసరమైన ఏర్పాట్లు చూడాలని ఆయన అధికారులకు చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా 500 స్వయం సహాయక సంఘాలకు 100 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలను పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మెప్మా ఆధ్వర్యంలో 13.68 కోట్ల రూపాయల బ్యాంకు లింకెజే రుణాలను మహిళల కు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవా లన్నారు. జిల్లా పరిశ్రమలశాఖ ద్వారా పీ.ఎం.ఈ.జీ.పి పథకం క్రింద 50 మంది లబ్ధిదారులకు 5 కోట్ల రూపాయల మేర రుణాల మంజూరు ఉత్తర్వులు అందజేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. రేపల్లె మున్సిపాలిటీ లో మహిళలకు కుట్టు సెంటర్ ను ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు చెప్పారు. సభా ప్రాంగణం వద్ద సంక్షేమాలు కార్యక్రమాలను తెలియజేసే స్టాల్స్ ను ఏర్పాటు చేయవ లసిందిగా ఆయన అధికారులను ఆదేశించారు. అంతర్జాతీ య మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో సేవలు అందించిన మహిళల కు ప్రతిభా పురస్కారాలను అందజేయడానికి చర్యలు తీసుకోవాల న్నారు. జాయింట్ కలెక్టర్ ప్రఖష్ జైన్, అదనపు ఎస్.పి. విటలేశ్వర్, జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, డి.ఆర్.డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మజ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శివలీల, జిల్లా పౌరసరఫరాల అధికారి విలియమ్స్, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగిరెడ్డి, రేపల్లె రెవిన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బిఇసిలో రెండు రోజుల ఎఫ్‌డిపి కార్యశాల



బాపట్ల, మేజర్‌న్యూస్: మాస్టరింగ్ రీసెర్చ్ మెథడాలజీ కాన్సెప్ట్ టు పబ్లికేషన్ అనే రెండు రోజుల ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం కార్యశాల ను బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఐక్యుఏసి ద్వారా ఘనంగా ప్రారంభించారు. ఈ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ముఖ్యంగా అధ్యాపకులు, పరిశోధనలో ఆసక్తి గల వారికి పరిశోధనా విధానాలు, సమస్యల గుర్తింపు, గణాంక విశ్లేషణ, పరిశోధనా పత్ర రచన, ప్రచురణ ప్రక్రియలు, సమగ్ర పరిశోధన నైతికత తదితర అంశాలను వివరించడానికి ఉద్దేశించబడింది. ఈ కార్యశాలకు ముఖ్య అతిధులుగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, కార్యదర్శి మనం నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు - 2 పారెపల్లి చంద్రశేఖర్, ఉప కార్యదర్శి దొడ్డపనేని వేంకయ్య చౌదరి, ప్రొఫెసర్ %డ% హెడ్ సివిల్ ఇంజనీరింగ్, ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ నాగ సతీష్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిశోధన అధ్యాపకుల భవిష్యత్తుకు మార్గదర్శకం, దీని ద్వారా కొత్త ఆవిష్కరణలు వెలుగు చూస్తాయి అని వివరించారు. సెక్రటరీ మనం నాగేశ్వరరావు మాట్లాడుతూ నాణ్యతతో కూడిన పరిశోధన అధ్యాపకులకు, సమాజానికి అభివృద్ధిని అందిస్తుంది అని అభిప్రాయపడ్డారు. వైస్ ప్రెసిడెంట్ - 2 పరెపల్లి చంద్రశేఖర్ కార్యశాలలు పరిశోధనలో మానవీయ విలువలను పెంపొందించి, సమగ్ర దృష్టికోణాన్ని కలిగించాలి అని సూచించారు. జాయింట్ సెక్రటరీ దొడ్డపనేని వేంకయ్య చౌదరి పరిశోధన అనేది పాఠశాలల గోడల మధ్య పరిమితం కాకుండా, జీవితాన్ని మారుస్తూ ముందుకు సాగాలి అని ఆకాంక్షించారు. ఇంచార్జ్ ప్రిన్సిపల్ సిహెచ్ నాగ సతీష్ మాట్లాడుతూ శాస్త్రీయ పరిశోధన సమాజానికి నిజమైన మార్గదర్శకతను అందిస్తుంది, ప్రతి అధ్యాపకుడు దీనిని ప్రాధాన్యతనివ్వాలి అని సూచించారు. డాక్టర్ రాజు యడ్లా (డీన్ %-% ఆర్ %డ% డి , శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ, ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ గ హాజరయ్యారు. ఇంటర్ డిసిప్లినరీ పరిశోధన అనేది వివిధ శాస్త్ర విభాగాల మధ్య సహకారాన్ని పెంపొందించి, సమాజానికి కొత్త పరిష్కారాలను అందించగలదు అని తెలిపారు.ఈ కార్యశాలలో డాక్టర్ కె. మణి దీప్ (కన్వీనర్, ఐ క్యు ఎ సి ) ఇతర శాస్త్రవేత్తలు, పరిశోధకులు పాల్గొన్నారు.

## పురుగుమందుల వినియోగంలో రైతులు జాగ్రత్త వహించాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: చేలకు పురుగు మందులను వెదజల్లే క్రమంలో రైతులు అత్యంత జాగ్రత్తవహించాలని, వారు తప్పనిసరిగా వ్యక్తిగత భద్రతా వస్త్రాలను ధరించాలని, లేకుంటే ఆ మందుల విష ప్రభావం వలన తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనవలసి వస్తుందని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. పి. ప్రసూన రాణి అన్నారు. వ్యవసాయ కళాశాల కీటక శాస్త్ర విభాగంలో జరిగిన పురుగు మందుల వినియోగ పద్ధతులు, వాటి సురక్షిత వాడకంపై నిర్వహించబడిన శిక్షణ శిబిరంలో ఆమె రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ పురుగు మందులను క్రమపద్ధతిలో వినియోగిస్తే రైతు కుటుంబానికి భద్రత ఉంటుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రైతులకు వ్యక్తిగత భద్రతా రక్షణ భద్రతా వస్త్రాలను ఒక కిట్టుగా రూపొందించి అందజేయడం జరుగుతుందని, చేలలో పురుగు మందులను వెదజల్లేటప్పుడు ఈ వస్త్రాలను ప్రతి రైతు తప్పనిసరిగా ధరించి, ఆ విష ప్రభావం నుంచి తమను తాము కాపాడుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ నిధుల వినియోగ సమన్వయకర్త డా. కె. సుశీల మాట్లాడుతూ మన దేశంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన మృత్యువాతపడుతున్నారని, ఇది చాలా ఆందోళన కలిగించే విషయమన్నారు. శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కీటకశాస్త్ర విభాగ అధిపతి డా.ఎస్.ఆర్.కోటేశ్వర రావు పురుగు మందులు వాడే విధానంలోని పలు అంశాలను రైతులకు క్షుణ్ణంగా వివరించటమే కాక పలు సురక్ష పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమ రిసోర్స్ పర్సన్ డా. పి. సుధా జాకబ్ రైతులు పురుగు మందులను వాడే వివిధ రకాల పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో మూలపాలెం, మచ్చావారిపాలెం మరియు బాపట్ల గ్రామానికి చెందిన 35 మంది రైతులు పాల్గొని శిక్షణ పొందారు. రీచ్ ఎన్.జి.ఓ. ప్రతినిధులైన దివ్య, కీటక శాస్త్ర విభాగ ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లోరోసిస్‌పై అవగాహన



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తిరగలదిన్నె గ్రామంలో ఫ్లోరోసిస్‌పై జిల్లా ఫ్లోరోసిస్ అధికారి డాక్టర్ వి.అనిల్ కుమార్ ఫ్లోరోసిస్‌పై అవగాహన నిర్వహించారు. పట్టణంలో జరుగుతున్న క్యాన్సర్ సర్వేను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రుబీనా, ఆరోగ్య విస్తరణాధికారులు ఎన్. బ్రహ్మానందం, పి.శ్రీధర్, టెక్నిషియన్ కె.అంజిరెడ్డి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పెద్ద గొల్లపాలెం పంచాయతీ పెద మార్పువారి పాలెంకు చెందిన మిక్కిలి శ్యాంసన్ దంపతులు ఎస్ఎస్ చిల్డ్రన్ చారిటబుల్ ట్రస్ట్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి వారి తల్లిదండ్రులైన సుమతీ శామ్యూల్ పేరు మీద ప్రతి సంవత్సరం విద్యార్థులకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని గణపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారిని ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు చిన్న వయసులోనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన శాంసన్ రాధాను ప్రత్యేకంగా అభినందించారు వారు నిర్వహిస్తున్న ఎస్ఆర్ ఎలక్ట్రానిక్స్ ఫర్నిచర్ షోరూమ్ మంచి పురోగతి సాధించాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కొనియాడారు.

## అప్పుల బాధ తాళలేక యువకుడి ఆత్మహత్య



అద్దంకి, మేజర్‌న్యూస్: కుటుంబ అవసరాల కోసం చేసిన అప్పులు తాళలేక యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈసంఘటన మండలం లోని తిమ్మాయపాలెం ఎస్సీ కాలనీ వద్ద శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. ఎస్ఐ షేక్ ఖాదర్ బాషా అందించిన సమాచారం మేరకు ఎస్సీ కాలనీకి చెందిన డి.కోటేశ్వరరావు దినసరి వేతన కూలీగా పని చేస్తున్నాడు. ఇంటి రుణం, రోజువారీ వడ్డీలు, వారాల వడ్డీల పేరుతో బాకీలు చేశాడు. సుమారు రూ. చేసిన బాకీలనుతీర్చలేక కొంతకాలంగా ఇబ్బంది పడుతున్నాడు. చేసిన బాకీలు తీర్చలేమని భావించిన ఆయన శుక్రవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని బలవన్మణానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు ఆయన్ను అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధరించారు. మృతునికి భార్య, వివాహితురాలైన కుమార్తె, కుమారుడు ఉన్నారు. భార్య మరియమ్మ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## బహుముఖ ప్రజ్ఞలు మహిళలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందారని, ఇంకా చెందాలనీ కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీసురావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల పరిధిలో ఉన్న మహిళా ప్రముఖులను రెడ్ క్రాస్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కర్లపాలెం ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు మహారాణులన్నారు .ఊయల ఊపిన చేతులు ప్రపంచాన్ని పాలించగలరన్నారు.ఈ సందర్భంగా కర్లపాలెం తాసిల్దారు సుందరమ్మను, ఎంపీ డీవో ఆఫీస్ సూపర్టెండెంట్ రజిని, మండల విద్యాశాఖ అధికారులు విజయశ్రీ జూనియర్ అసిస్టెంట్ కళ్యాణినీ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు ,రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ మంద పాటి పరమానందకుమార్ తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ



కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం దండుబాటలోని 10 మంది నిరుపేద మహిళలకు చీరెల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ ఛైర్మన్, గ్రామ సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ బాజి ,సంపటి శ్రీనివాసరెడ్డి, బహదూర్ బాష,షేక్ ఇబ్రహీం,షేక్ జానీ బాష ,షేక్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు

## బ్రహ్మోత్సవాలపై సమీక్షా సమావేశం



భట్టిప్రోలు మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసి యున్న శ్రీ భ్రమరాంబ సమేత శ్రీమల్లేశ్వ ర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భ ంగా తీసుకోవలసిన చర్యలపై స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహి ంచారు.ఈ సందర్భంగా తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ 9వ తేదీ నుండి జరగనున్న బ్రహ్మోత్సవాలకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, అదేవిధంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. రథం ఊరేగే రహదారి క్లియర్ గా చేయాలని మరమ్మత్తులు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన ఫౌండర్ ట్రస్టులు కొడాలి శంకర్రావు, కొడాలి లక్ష్మీకాంతరావు, కొడాలి పానకాల రావు,ఆర్ ఐ.తన్నీరు లీల ఆనంద ఫణి కుమార్,ఎంపీడీవో ఎస్ వి రమణ,పోలీస్ శాఖ,ఆరోగ్యశాఖ, విద్యుత్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు గాయత్రి యజ్ఞం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం కుంట నందు గాయత్రి మాత జయంతి, వార్షికోత్సవం సందర్భంగా యజ్ఞం నిర్వహిస్తున్నారు. ఈ యజ్ఞంలో పాల్గొనడం వల్ల మానసిక రుగ్మతలు తొలగిపోతాయి. ఈ యజ్ఞంలో పాల్గొన దలుచుకున్న వారు ఒట్టి కొబ్బరి గిన్నె హెూమంలో వేయడానికి తెచ్చుకోవాలని కోరారు. యజ్ఞం అనంతరం పాల్గొన్న భక్తులకు భోజన సౌకర్యం కలదన్నారు.

## ఇన్‌స్పైర్ అవార్డు స్కీంకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: భారత ప్రభుత్వ మానవ శాఖ డిపార్ట్మెంట్ వారు 2024-25 సంవత్సరముకు సంబంధించి నిర్వహించిన ఇన్స్పైర్ అవార్డు స్కీమ్ నందు ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం నందు చిరుకురుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన 9వ తరగతి చదువుతున్న ఆరికట్ల హేమ ఇష్మిత, ఆరవ తరగతి చదువుతున్న మేళం రోహిత ఆరవ తరగతి చదువుతున్న తగరం రోజు రోజా అనే విద్యార్థులు ఎంపికైనట్టు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు డి.అనురాధ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపికైన విద్యార్థులకు అభినందన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులను ఉపాధ్యాయుల ఉద్దేశించి సైన్స్ ప్రాజెక్ట్ పట్ల ఆసక్తిని అభిరుచిని ఇంకాను పెంపొందించుకోవాలని భవిష్యత్తులో మరెన్నో ప్రాజెక్టు సాధించాలని ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా ముందడుగులో ఉండాలని మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు జే.ప్రభు కుమార్, ఎస్.లక్ష్మి నారాయణ రెడ్డి, జి.మధుసూదన్ రావు, జి.విజయభాస్కర్ ఎంపికైన విద్యార్థులకు అభినందించారు

## శ్రీనివాసునికి 80 రకాల పూలు, పండ్లతో విశేష హారతి



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల ఆర్టీసీ బస్టాండ్‌లో కొలువుదీరిన శ్రీలక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో విష్ణు సహస్రనామ మండల దీక్షలో భాగంగా శుక్రవారం రాత్రి వెంకటసాయి కోలాట బృందం మహిళలచే 80 రకాల పూలు, 80 రకాల పండ్లుతో విశేష హారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, అలంకరణ నిర్వహించారు. భక్తుల పెద్ద సంఖ్యలో వేడుకల్లో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. అర్చక స్వాములు, నిర్వహణ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వ్యవస్థాపక శిక్షణతో విద్యార్థులు ఉన్నత స్థానాలకు: లక్ష్మీనరసింహ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల వ్యవసాయ కళాశాలలో శిక్షణ కార్యక్రమం వ్యవసాయ అనుబంధ రంగాలలో అనేక వ్యాపార అవకాశాలున్నాయని, వాటిపట్ల వ్యవసాయ విద్యార్థులు అవగాహన పెంపొందించుకుని సాగితే తమ కాళ్ళ మీద తాము నిలబడేందుకు ఒక చక్కని మార్గం లభిస్తుందని యాజలి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ చైర్మన్ ఇక్కుర్తి లక్ష్మి నరసింహ అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలోని విస్తరణ విభాగంలో షెడ్యూల్ ట్రైబల్ విద్యార్థుల కొరకు ఎంట్రప్రెన్యూరియల్ డెవలప్మెంట్ అంశంపై నిర్వహించబడిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విశాలమైన భూభాగం గల భారతదేశంలో 6 లక్షల గ్రామాలున్నాయని, ప్రతి గ్రామంలో కనీసం 50 కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందని వివరించారు. గ్రామస్థాయిలో గల ఈ అవకాశాలను యువత అందిపుచ్చుకుంటే నిరుద్యోగ సమస్య తీరడమేకాక వాణిజ్య వేత్తలుగా ఎదిగే అద్భుత అవకాశం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణ విభాగం అధిపతి డా.సురేష్ కుమార్, ప్రొఫెసర్ డా. రమాదేవి, ఎస్సీ ఎస్టీ సెల్ విభాగ ఇన్చార్జ్ ప్రొఫెసర్ డా. సుశీల, డా.లలిత, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 900 మందికి నాలుగు క్యాన్లు తాగునీరు

### పనిచేయని ఆర్‌ఓ ప్లాంట్ - బోరు పంపు గతి





బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: 900 మంది విద్యార్థులు ఉన్న పురపాలక ఉన్నత పాఠశాలలో మూడు వాటర్ క్యాన్లు బోరు నీళ్లతో రోజు గడుపుతున్నారని మధ్యాహ్నం భోజనం సమయం లో విద్యార్థులు త్రాగగా అయిపోయిన తర్వాత విద్యార్థులు ఎవరన్నా నీళ్లు కావాలంటే లేవు అనే సమాధానం చెబుతున్నారని వారు దాహం తీర్చుకోవడానికి స్కూలు ఆవరణలో కట్టిన మున్సిపల్ దుకాణాల లో వెళ్లి దుకాణ యజమానులు అనుమతిస్తే తాగుతున్నామని విద్యార్థులు చెప్పుకొచ్చారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సమయంలో తాత్కాలిక మరమ్మతులు చేపించి అన్ని హంగులు ఉన్నట్టుగా చూపించారని మరల చెడిపోయిన అటుపక్క కన్నెత్తి చూడలేదని వాపోయారు విద్యార్థులు. ప్రధానోపాధ్యాయురాలు ఫిర్యాదు చేయగా కంప్లైంటు పెట్టాను వస్తారు బాగు చేస్తారు అంటూ కాలయపన చేస్తున్నారే తప్ప మాకు మంచి నీళ్ల సదుపాయం కల్పించట్లేదని వాపోయారు విద్యార్థులు. దీనిపై విద్యాశాఖ అధికారులు స్పందించి మూలన పడ్డ ఆర్‌ఓ ప్లాంట్ పునరుద్ధించాలని కోరారు. సదరు ఈ విషయంపై పలు రాజకీయ నాయకులు స్కూల్ ని సందర్శించి విద్యార్థులను వారి సమస్యను అడిగి తెలుసుకుని అధికారులు దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారని విద్యార్థులు తెలిపారు.

## ఎస్ఐ సుధాకర్ దాతృత్వం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: పోలీస్ వృత్తి చేస్తూ నిరంతరం ప్రజల కేసులు శిక్షలు, నేర ప్రవృత్తి నిలుపుదల చేయడం వంటి రద్దీగా ఉండే పోలీసులు కూడా సేవాతప్రత కలిగి ఉంటారని కొత్తపట్నం ఎస్సై వేముల సుధాకర్ నిరూపించారు. మండలంలోని ఈతముక్కల గ్రామానికి చెందిన వృద్దురాలు వేము వెంకాయమ్మకు కొత్తపట్నం ఎస్సై వి.సుధాకర్ మానవత్వం చాటుకుని పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిసింది. వివరాల్లోకెళ్తే వేమా అంకయ్య ఈనెల మూడవ తేదీ కుటుంబ ఆర్థిక పరిస్థితులు, ఆరోగ్య పరిస్థితులు సక్రమంగా లేనికారణంగా తన భార్య అయిన వెంకాయమ్మకు కాలు విరిగి మంచంలో ఉండటంతో వీటన్నిటిని సహించుకోలేక ఈనెల మూడవ తేదీ పురుగుమందు తాగటం జరిగింది. మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్ హాస్పటల్ నందు చికిత్స పొందుతూ 5వ తేదీ మృతి చెందడం జరిగింది. మృతుని భార్య వెంకాయమ్మ దీన స్థితిని స్థానికులు ఎస్సైకు తెలియజేయడంతో ఎస్సై వేముల సుధాకర్ 10 వేల రూపాయలు నగదును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పాండురంగారావు, గ్రామస్తులు, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జివిఎస్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో మహిళా దినోత్సవ వేడుకలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జీవిఎస్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఎల్.సుధారాణి అధ్య క్షతన ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేలటూరి ధనలక్ష్మి మీడియేటర్, ఫ్యామిలీ అండ్ స్టూడెంట్ కౌన్సిలర్ గుండాల శ్రీలక్ష్మి,అడ్వకేట్ ధనలక్ష్మి విచ్చేశారు. ఈ సందర్భంగా అడ్వకేట్ మాట్లాడుతూ మహిళలు సమానత్వా న్ని సాధించడం కోసం ఎంతోమంది కొన్ని వందల ఏళ్ళ కృషి చేయడం వల్ల ప్రస్తుతం మనం అన్ని రంగాల్లో సమాన అవకాశాలను పొందుతున్నామని, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మహిళల అభ్యున్నతి కోసం చేసిన కృషిని కొనియాడారు. శ్రీలక్ష్మి ప్రస్తుత సమా జంలో మహిళలు ఎదుర్కొంటున్న అనేక ఇబ్బందులను వాటి నుంచి చట్టం కల్పించిన రక్షణ మార్గాలను సెక్షన్ల వారిగా విద్యార్థులకు చక్కగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పాటు సమానంగా ఉన్నామని ఇది మహిళలకు గర్వకారణం అని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్రీదేవి అన్నారు. ఈనెల 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని పాఠశాలలో పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించారు. మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్, ఫాస్ట్ వాకింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా హెచ్‌ఎం శ్రీదేవి మాట్లాడుతూ మహిళలు పురుషుల కంటే అన్ని రంగాల్లో ముందున్నామని దీనికి కారణం మహిళలలో చైతన్యం రావడమే అని, దీంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మహిళలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడం వల్లే ఇది సాధ్యమైంది అన్నారు. రాజకీయం ఉద్యోగాలు వంటి ప్రధాన రంగాల్లో మహిళలకు ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్ వల్లే మహిళలు ఈ స్థానంలో నిలిచామని ఆమె అన్నారు. శుక్రవారం గణిత ఉపాధ్యాయుడు కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో మహిళలను శాలువాలతో సన్మానించి సత్కరించారు. పాఠశాలలోని సుమారు 16 మంది మహిళా ఉపాధ్యాయులకు నలుగురు స్వీపర్లకు, నలుగురు మధ్యాహ్న భోజనం వండే కార్మికులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఫస్ట్ అసిస్టెంట్ సాయి కిషోర్, ఆంగ్లం ఉపాధ్యాయుడు శరత్ చంద్ర నాగమల్లేశ్వర రావు, చెక్క కోటేశ్వరరావు, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేత కుమార్తె వివాహ వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల టిడిపి సీనియర్ నాయకులు, ప్రముఖ రియల్టర్ శ్రీరామ్ శ్రీనివాసులు, రత్నకుమారి దంపతుల కుమార్తె సుస్మిత వెంకటసాయి సుధీర్‌ల వివాహవేడుకలు గురువారం రాత్రి పాములురులోని పువ్వాడివారి కళ్యాణమండపం నందు వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రముఖులు హాజరై నూతన వధూవరులు సుస్మిత వెంకటసాయి సుధీర్ దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పామూరు, సి.ఎస్.పురం మండలాలకు చెందిన పలువురు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన కేంద్ర బృందం



బాపట్ల, మేజర్‌న్యూస్: నేషనల్ పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ వైద్య బృందము డాక్టర్ రమణ, డాక్టర్ పాదాలు శుక్రవారం బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం సందర్శించారు. రాష్ట్రీయ బాల స్వాస్య కార్యక్రమం, రాష్ట్రీయ కిషోర్ స్వాస్య కార్యక్రమం నేషనల్ టీబి ఎలిమినేషన్ ప్రోగ్రాం యొక్క సహాయోగం లో భాగంగా సెంట్రల్ టీమ్ వారు జిల్లాలో నాలుగు రోజులుగా పర్యటించిన అనంతరం డిఎంహెచ్వో డాక్టర్ ఎస్ విజయమ్మ ను మర్యాదపూర్వకంగా కలిశారు. క్షేత్రస్థాయిలో సెంట్రల్ టీమ్ వారు ధూళిపూడి,వెదుళ్ళపల్లి, వేటపాలెం,ఇంకొల్లు, గుంటుపల్లి వైద్య ఆరోగ్య కేంద్రాలకు సందర్శించారు. పిల్లలు ఆరోగ్యమే మొదట లక్ష్యంగా బాపట్ల జిల్లా ముందు ఉంటుంది అని ప్రోగ్రాం లోని ఎప్పటికప్పుడు మార్పులు ఎంటెప్ సహకారం అందిస్తామని డిఎంహెచ్వో డాక్టర్ విజయమ్మ కేంద్ర బృందానికి తెలిపారు. డి ఎల్ ఏ టి ఓ డాక్టర్ మొహమ్మద్ సాదిక్, వివిధ ప్రోగ్రాం మోడల్ ఆఫీసర్లు ఎన్ హెచ్‌ఎం ప్రేమ పావని డిఎంహెచ్ఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# మార్కెట్‌లోకి టొయోటా హైలక్స్ బ్లాక్ కారు

ఒంగోలు, మేజర్‌న్యూస్: టొయోటా కిర్లోస్కర్ మోటర్ మార్కెట్‌లోకి మరో అధునాత భద్రత, ప్రీమియం సౌకర్యంతో హైలక్స్ బ్లాక్ ఎడిషన్ కారును పరిచయం చేసింది. శుక్రవారం భారతదేశంలో కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. మెరుగైన ప్రయాణీకుల రక్షణ కోసం 7 ఎయిర్‌బ్యాగ్లు, మెరుగైన హ్యాండ్లింగ్, స్టెబిలిటీ కోసం వెహికల్ స్టెబిలిటీ కంట్రోల్, ట్రాక్షన్ కంట్రోల్ ఆఫ్-రోడ్, వంపుతిరిగిన డ్రైవింగ్ భద్రత కోసం ఎలక్ట్రానిక్ డిఫరెన్షియల్ లాక్, ఆటోమేటిక్ హిల్ అసిస్ట్ కంట్రోల్, డౌన్‌హిల్ అసిస్ట్ కంట్రోల్. టొయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ వరీందర్ వాధ్వా మాట్లాడుతూ టొయోటా వద్ద ఎప్పటికప్పుడు మెరుగైన కార్లను అందించాలనే మా నిబద్ధత మా కస్టమర్ల వైవిధ్యమైన చలనశీలత అవసరాలు, ప్రాధాన్యతలను లోతుగా అర్థం చేసుకోవడంలో ముందుంటుంది. టొయోటా హైలక్స్ చాలా కాలంగా మన్నిక పనితీరుకు చిహ్నంగా ఉంది హైలక్స్ బ్లాక్ ఎడిషన్ పరిచయంతో, మేము ఈ వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. భారతదేశంలోని అన్ని టొయోటా డీలర్‌షిప్‌ల లో టొయోటా హైలక్స్ బ్లాక్ ఎడిషన్ కోసం బుకింగ్‌లు ఇప్పుడు కస్టమర్ల కోసం తెరిచి ఉన్నాయి. డెలివరీలు మార్చి 2025 నుండి ప్రారంభం కానున్నాయి.

## ఘనంగా బిజెపి మహిళా విభాగం మహిళా దినోత్సవ వేడుకలు



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల భారతీయ జనతా పార్టీ, చీరాల అసెంబ్లీ నియోజకవర్గ మహిళా మోర్చా ఆధ్వర్యంలో తేలప్రోలు వీరయ్య, వెంకాయమ్మ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శుక్రవారం జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా ట్రెజరర్ శ్రీదేవి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాయకత్వంలో దేశంలో మహిళలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారని గుర్తుచేశారు. కార్యక్రమంలో చీరాల బిజెపి పట్టణ అధ్యక్షురాలు గుద్దంటి భవాని, సంస్కృత భారతి బాపట్ల జిల్లా అధ్యక్షురాలు గీతా, డాక్టర్ అపర్ణ,టిడిపి తెలుగు మహిళ అధ్యక్షురాలు సుబ్బలక్ష్మి, జనసేన జిల్లా నాయకురాలు పద్మిని, బండారు పల్లి హేమంత్ కుమార్, కాకర్ల శ్రీ వెంకటేశ్వర రావు, వేముల వెంకటేష్, మేడికొండ భరణి రావు, అరవపల్లి కుమార్, శంకర శెట్టి నాగేశ్వరరావు, పింజల భరణి రావు, సర్విసెట్టి సుబ్బరామయ్య, బక్కా మనోహర్ రెడ్డి, మన్నవ సుజాత, సత్యవతి, మహేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంటను రైతు సేవా కేంద్రాల ద్వారా అమ్ముకొనవచ్చు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ వారి ఉత్తర్వుల మీద భట్టిప్రోలు మండలంలో అపరాలు పండించిన రైతులు రైతు సేవా కేంద్రాల ద్వారా పంటలను అమ్ముకొనవచ్చునని మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రసన్న శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలో 58790 హెక్టార్ల లో రైతులు అపరాలు పండించారని తెలిపారు.శనగలు 15657 హెక్టార్లు,మినుములు 21109 హెక్టార్లు,పెసలు 74 05 హెక్టార్ల విస్తీర్ణంలో పంట పండించారన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ఏపీ మార్క్ఫెడ్,జాతీయ సంస్థ అయిన నాఫెడ్ తరపున బాపట్ల జిల్లా నందు 2024-25 సంవత్సరంలో రబి సీజన్లో రైతులు పండించినపంటలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ఏపీ మార్క్ఫెడ్ జాతీయ సంస్థల నాఫెట్ తరపున బాపట్ల జిల్లా నందు 2024 25 సంవత్సరంలో రబి సీజన్లో రైతులు పండించిన శనగల కు మద్దతు ధర క్వింటా రూ 5650లు మినుములు మద్దతు ధర క్వింటా రూ 7400 లు,పెసర మద్దతు ధర రూ 8682లు గా నిర్ణయించారన్నారు. రైతుల పండించిన ఈ పంటలను రైతు సేవా కేంద్రాల ద్వారా అమ్ముకొనవచ్చునని ఆమె ఈసందర్భంగా తెలిపారు.

## అస్తిత్వం నుండి విజయం వైపు

**- డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎస్ విజయమ్మ**



బాపట్ల, మేజర్‌న్యూస్: మహిళలు పురుషులకు సమానంగా చట్టసభల్లోనూ, వృత్తిలో, విద్యలో అన్నిట్లో అస్తిత్వం నుండి విజయం వైపు పయనిస్తున్నారని అది నూరు శాతం ఫలించాలంటే వ్యవస్థలో కొన్ని మార్పులు అవసరమన్నారు బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ విజయమ్మ మాట్లాడుతూ పురుషులకు ధీటుగా నారీమణులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళలు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. పురుషులతో పోటీ పడుతున్నారు. అయితే ఆడపిల్ల అంటే ప్రతి ఒక్కరూ చిన్నచూపు చూస్తున్నారు. గర్భస్థ శిశువు ఆడపిల్ల అని తెలిస్తే రూపుమాపేందుకు సైతం వెనుకాడడం లేదు. కుటుంబాల్లో ఆయా పరిస్థితులు ఎదురైతే మహిళలు సరిదిద్దుకోవలసిన అవసరం ఉందన్నారు. ఎవరైనా తప్పు చేస్తే అది తప్పు అని ఖండించగలిగే స్థాయికి మహిళలు ఎదగాలి. పాఠశాలల్లో చదువుకునే బాలికల సంఖ్య పెరగాలి.

# ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడానికి కృషి చేయండి



బాపట్ల, మేజర్‌న్యూస్: పక్కా గృహాల నిర్మాణాలలో ప్రభుత్వం లక్ష్యాలను చేరుకోడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. గృహ నిర్మాణాలపై సంబంధిత శాఖ అధికారులతో శుక్రవారం ఆయన స్థానిక కలెక్టరేట్ లో సమీక్ష నిర్వహించారు. పక్కా గృహాల నిర్మాణ లక్ష్యాలలో జాప్యం పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో మొదటి త్రైమాసికంలో బాపట్ల జిల్లాకు 4,898 గృహాలు పూర్తి చేయాలని లక్ష్యం అన్నారు. ప్రస్తుతం 454 మాత్రమే పూర్తి చేయడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. మండలాల వారి లక్ష్యాలలో 18 కంటే తక్కువ లక్ష్యాలను పూర్తిచేసిన ఇంజనీర్లకు చార్జి మెమోలు తయారు చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారిని ఆయన ఆదేశించారు. మిగిలినవన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయని వారిని ఉద్యోగం నుండి తొలగించుటకు చర్యలు తీసుకుంటామని ఆయన అధికారులను హెచ్చరించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గృహ నిర్మాణాలలో పని దినాలు కల్పించాలన్నారు. నిర్దేశించిన మాదిరిగా 90 పని దినాలు చూపి లబ్ధిదారులకు కూలి సొమ్ము చెల్లించాలన్నారు. వేమూరు నియోజకవర్గం లో లేఔట్ ల దగ్గర ఏర్పాటు చేసిన కరెంటు వైర్లను దొంగిలించిన విషయమై ఆయన ఆరా తీశారు. ఆర్థికంగా వెనుకబడిన లబ్ధిదారులకు ఇల్లు నిర్మించి ఇవ్వడానికి స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా ఇళ్ళు నిర్మించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణాలు జరిగిన కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఈఇలు, డిఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ బాధిత కుటుంబాలను ప్రభుత్వము ఆదుకోవాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: 2021 సంవత్సరంలో రేపల్లె - అరవపల్లి ప్రధాన రహదారి విస్తరణ పనుల్లో భాగంగా స్థలాలు, ఇళ్లు పోగొట్టుకున్న వారికి ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ రేపల్లె పట్టణ అధికార ప్రతినిధి పినపాల సత్య సాయి బాబు కోరారు. బాపట్ల బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు ను కలిసి బాధితుల తరపున వినతి పత్రాన్ని అందజేశారు. మొత్తం 93 మంది బాధితులకు ఇంతవరకు ఎటువంటి నష్టపరిహారం అందించలేదని అన్నారు. అలాగే పరిహారం కింద ప్రభుత్వం అందించే టిడిఆర్ బాండులు ఇంతవరకు మంజూరు చేయలేదని గుర్తు చేశారు. దీనివలన ఇల్లు, స్థలాలు పోగొట్టుకున్న బాధితులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇల్లు వాకిలి పోగొట్టుకొని అద్దె ఇళ్లలో జీవనం కొనసాగిస్తు న్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మంది ఇళ్లను ప్రొక్లైన్ల ద్వారా కూల్చివేత చేయడం జరిగిందన్నారు. వచ్చిన మట్టి సైతం ట్రాక్టర్ల ద్వారా తరలించి అమ్ముకున్నట్లు ఆరోపించారు. ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలుమార్లు ఆయా కార్యాలయాలకు వెళ్లి వినతి పత్రాలు అందించామని గుర్తు చేశారు. అన్ని శాఖల మంత్రులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. దీనికి సంబంధించిన ఫైలు రేపల్లె మున్సిపాలిటీ ద్వారా డిటిసిపి , బౌడా లకు వచ్చి ఉన్నదని పేర్కొన్నారు. దీనిపై త్వరితగతిన బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు, బాపట్ల జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మోర్ల కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు చట్టాలపై అవగాహన అవసరం



రేపల్లే, మేజర్‌న్యూస్: మహిళా చట్టాలు గురించి వాటి వలన కలిగే ప్రయోజనాలు మహిళలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి టి వెంకటేశ్వర్లు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు నందు అంగనవాడి కార్యకర్తలకు సూపర్వైజర్లకు చట్టాలపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన అనేక చట్టాలు ఉన్నాయని వాటి వలన కలుగుతున్న ప్రయోజనాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు . బాల్య వివాహాల నిషేధ చట్టం మైనర్ బాలికలపై అత్యాచారాల నిరోధక పాక్సో చట్టం గురించి పిల్లలకు మహిళలకు ఉచిత న్యాయ సహాయం పొందేందుకు అమలు జరుపుతున్న చట్టాల గురించి న్యాయమూర్తి ఈ సందర్భంగా సదస్సులో వివరించారు .. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కొండపల్లి శ్రీనివాసరావు హరికుమార్ ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ శివజ్యోతి పారా లీగల్ వాలంటీర్లు సిహెచ్ నాగమల్లేశ్వరరావు ఆలా మోషే అంగన్వాడీ సూపర్వైజర్లు కార్యకర్తలు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు..

# అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: అంగన్వాడీల వేతనాలు పెంపుదలచేయాలని,ఇతర సమస్యలు పరిష్కారం కోరుతూ మార్చి10వ తేదీ విజయవాడ ధర్నా డిమాండ్స్ తో సిడిపిఓ ఎం.సుచిత్రకి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కే.ఝాన్సీ,సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ మట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు గ్రాడ్యుటీ పెంచబోతున్నట్లు ప్రకటించింది స్వాగతిస్తున్నాము. కానీ అదే సందర్భంలో పెరిగిన ధరల ప్రకారం అంగన్వాడీలుకు వేతనాలు పెంచాలని, గ్రాంట్యూటీ అమలుకు స్పష్టతతో జీ.వో, మినీ సెంటర్లు మెయిన్ సెంటర్లుగా మార్చుతూ జీ.వో ఇవ్వాలని,వర్కర్స్ హెల్పర్స్ అందరికీ సంక్షేమ పథకాలు అమలుచేయాలని ,హెల్పర్లు ప్రమోషన్ గైడ్లైన్స్ రూపొందించాలని,పెండింగ్లో ఉన్న బిల్లులు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 164 సూపర్వైజర్ పోస్టులను ఇవ్వాలని ప్రీస్కూల్ బలోపేతానికి బడ్జెట్ కేటాయించాలి,సాధికారత సర్వేలో ప్రభుత్వం ఉద్యోగులు అనే పదాన్ని తొలగించాలని 7 నెలలునుండి 3 సం. లోపు పిల్లలకు ఈకేవైసీ, పోటో క్యాప్చర్, ఓటిపి రద్దుచేయాలి కోరారు.అంగన్వాడి సెంటర్లకు హాఫ్ డే స్కూల్ మార్చి 15 నుండి అమలు చేయాలని మే నెలలో మినీ వర్కర్లకు కూడా సెలవులు ఇవ్వాలని మే నెల అంతా సెలవులు ఇవ్వాలని తదితర డిమాండ్లతో విజయవాడలో ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు,42 రోజుల సమ్మె అప్పుడు అంగన్వాడీల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేస్తారని అంగన్వాడీలందరూ ఆశతో ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.

## వ్యాసరచన పోటీలు



బాపట్ల రూరల్, మేజర్ న్యూస్: మహిళా సాధికారత వారోత్సవాలలో భాగంగా బాపట్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పి ఆధ్వర్యంలో బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్ఐ శ్రీనివాసులు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీలో డిబేటింగ్ కార్యక్రమాన్ని నరసాయపాలెం గ్రామంలో అంబేద్కర్ గురుకుల పాఠశాలలో వ్యాసరచన పోటీలను, బాపట్ల టౌన్ లోని కాపు కళ్యాణ మండపంలో రక్తదాన శిబిరం బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ లో మహిళా విద్యార్థులు అందరికీ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పై కార్యక్రమాలలో మెరుగైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## వరకట్న వేధింపులపై కేసు నమోదు



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల మండలం వల్లువారిపాలెం గ్రామానికి చెందిన నక్క సంధ్యారాణి ని భర్త కంచర్ల బోసు, అత్తమామలు శారీరకంగా మానసికంగా చిత్రహింసలకు గురి చేస్తూ అదనంగా డబ్బులు తీసుకురమ్మని వేధిస్తున్నరని బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు స్వీకరించిన రూరల్ సీఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## పేదరిక నిర్మూలనకు పీ4 పునాది

బాపట్ల, మేజర్‌న్యూస్: స్వర్ణాంధ్రఏ2047 విజన్ డాక్యుమెంట్‌లోని పది సూత్రాల్లో మొదటి సూత్రమైన శూన్య పేదరికం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్‌షిప్ (పీ4) విధానానికి ఉగాది నుంచి శ్రీకారంచుట్టనున్న నేపథ్యంలో ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా ప్రత్యేక సర్వే జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ నోడల్ అధికారులతో కలిసి కలెక్టరేట్ నుంచి పీ4 సర్వేపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పీ4 సర్వే తీరుతెన్నులను వివరించారు. సర్వేకు సంబంధించి క్షేత్రస్థాయి సిబ్బందికి ఇప్పటికే మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ ఇచ్చామన్నారు. కుటుంబ వివరాలు, సామాజిక ఆర్థిక స్థితిగతులకు సంబంధించి మొత్తం 27 ప్రశ్నల ద్వారా డేటాను సేకరించడం జరుగుతుందన్నారు. సర్వే అనంతరం మార్చి 21న సమాచార జాబితాలను గ్రామసభలో ప్రదర్శిం చడం జరుగుతుందన్నారు. పేదరికాన్ని దూరం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళి కాయుతంగా చేపడుతున్న కార్యక్రమాలకు అదనంగా సామాజికంగా, ఆర్థికంగా పైన ఉన్న కుటుంబాలు సామా జిక బాధ్యతగా అట్టడుగున ఉన్న కుటుంబాలకు మద్దతుగా నిలిచేలా ప్రోత్సహించడం పీ4 విధానం అని వివరించారు.

# లయన్స్ క్లబ్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



కురిచేడు, మేజర్‌న్యూస్: లయన్స్ క్లబ్ ఆఫ్ కురిచేడు ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కురిచేడు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వివి రమణారావు వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ ఆర్సి న్యాయవాది మానం రామాంజనేయులు జోనల్ చైర్మన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలో ప్రత్యేక స్థానం సంపాదించుకొన్న పదిమంది మహిళ మణులను ఘనంగా సత్కరించారు. వారిలో ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, కురిచేడు మండల తాసిల్దార్ జి.రజిని కుమారి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి లత, శ్రీ రాఘవేంద్ర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జే.అన్నపూర్ణ శాంతి, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి ఎస్.పద్మ, విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు నక్క విజయకుమారి, లైబ్రేరియన్ సుమతి, మహిళా కానిస్టేబుల్ మూజిబిన్, కన్యకా మహిళా మండలి అధ్యక్షురాలు పువ్వాడ సుజాత, పొట్లపాడుకు చెందిన శెట్టిపల్లి ఎల్లమ్మలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు రమణారావు మాట్లాడుతూ మహిళలను మహిళా దినోత్సవ సందర్భంగా సమాజంలో తమకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకొని మంచి సేవలు అందిస్తూ సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేసే వనితలను సత్కరించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ మానం రామాంజనేయులు మాట్లాడుతూ నేటి సమాజంలో ఆడవారి పాత్ర మగవారి కంటే ఏమాత్రం తీసుకోదని అన్ని రంగాలలో వారు పురుషుల కంటే మెరుగ్గా రాణిస్తున్నారని సమాజ అభివృద్ధికి ఇలాంటి ప్రతిభ అవసరమని, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారిని గుర్తించి సత్కారం చేయటం మహిళల్ని గౌరవించడమే కాక భావితర మహిళలకు ఆదర్శమని ప్రతి ఒక్కరూ మహిళను తక్కువగా చూడకుండా వారికి సరైన సహకారం అందించినట్లయితే సమాజంలో వారి ప్రతిభను నిరూపించుకుంటారని ఈ సందర్భంగా అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలో మహిళలను ప్రోత్సహించడానికి అవసరమైన ఆర్థిక సహాయం పొట్లపాడుకు చెందిన వ్యాపారవేత శెట్టిపల్లి సుబ్బారావు అందించారు.

ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ రాఘవేంద్ర విద్యాసంస్థల కరస్పాండెంట్ జేబీ రామారావు, లైన్స్ క్లబ్ అధ్యక్షులు వివి రమణారావు, ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణ, డైరెక్టర్లు సూరే నాసారయ్య, వంకాయలపాటి శ్రీనివాసరావు, ఇందూరి వెంకట నర్సిరెడ్డి, గ్రంధిశీల నాగరాజు, పోల్లేపల్లి లక్ష్మీనారాయణ, కొప్పురావూరి చిన్న బుజ్జి, నాగేంద్రబాబు, మహిళా మణులు పాల్గొన్నారు.

# ఆర్.ఎల్. పురం సమావేశంలో విద్యుత్ సమస్యలు, వాటర్ స్కీంపై చర్చ

## పలు అంశాలకు సభ్యుల ఏకగ్రీవ ఆమోదం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని ఆర్ ఎల్ పురం గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం శుక్రవారం సర్పంచ్ పి రమణమ్మ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సర్పంచ్ రమణమ్మ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలపై మాట్లాడుతూ గ్రామానికి త్రీఫేస్ కరెంట్ కావాలని, విద్యుత్ స్తంభాలు మార్చాలని, తదితర విద్యుత్ సమస్యలపై విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఓవర్ హెడ్ ట్యాంక్ పూర్తి, ఊరంతా పైప్ లైన్లు వేశారని, పైపులైన్ల లీకులకు మరమ్మత్తు చేయడం లేదని, సుమారు రెండు సంవత్సరాల నుంచి సాగర్ నీరు వదలటం లేదని, వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు గడపగడపకు కార్యక్రమంలో నీరు వదిలారని, తరువాత ఎందుకు ఆపారని సభ్యులు ప్రశ్నించడంతో. పంచాయతీ అధికారి సమాధానమిస్తూ ఆర్. డబ్ల్యూఎస్ఇంజనీరును సంప్రదించగా కాంట్రాక్టర్ రావటం లేదని చెబుతున్నారని అన్నారు.

**పలు అంశాలకు ఆమోదం**

-ఆర్ ఎల్ పురం గ్రామపంచాయతీ పరిధిలో ''స్వచ్ఛ ఆంధ్ర'' ప్రోగ్రాంలో భాగంగా ప్రతిరోజు శానిటేషన్ వర్కర్స్ ద్వారా ప్రతి ఇంటి వద్ద నుంచి తడిపొడి మరియు హానికర వ్యర్థాలను సేకరించుటకు మూడు రకాల డస్ట్ బిన్‌లు కొనుగోలు చేయుటకు ఆమోదం తెలిపారు.

-పంచాయతీ పరిధిలో (ఎస్ డబ్ల్యూ పిసి) చెత్త నుండి సంపద తయారీ కేంద్రమును మండలంలో మోడల్ ఎస్. డబ్ల్యు.పి.సీ (చెత్త నుండి సంపద తయారీ కేంద్రం)గా అభివృద్ధి చేయుటకు ఆమోదం.

-పంచాయతీ పరిధిలో ఎండలు పెరుగుతున్నందున చలివేంద్రం మరియు వివిధ కూడలిలో మంచినీటి కుండలు ఏర్పాటు చేయుటకు ఆమోదం. 2025-26 సంవత్సరానికి పారిశుద్ధ సిబ్బంది సరఫరాకు టెండర్ పిలిచేందుకు మరియు పలు అంశాలకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి జి.నరేంద్ర, వార్డుసభ్యులు యేసు రత్నం, లక్ష్మీదేవి, ఎంపీటీసీ ఆరోను పాల్గొన్నారు.

# శక్తిసదన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒంగోలులోని మహిళాభ్యుదయ సమితి కార్యాలయంలో వేడుకలను నిర్వహించారు. సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి తేళ్ళ అరుణ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా తాను మహిళా దినోత్సవాన్ని ఒక్కరోజు ముందుగా తాము జరుపుతుంటామని, ఈ సంవత్సరం ప్రత్యేకంగా ఈ శక్తిసదన్ సంస్థలో ఆశ్రయం పొందుతున్న మహిళలు, వారి చిన్నారులకు వివిధ రకాలైన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేస్తున్నామని అన్నారు. వివిధ సమస్యలతో పోరాడుతూ మానసిక క్రుంగుబాటుతో ఉండే మహిళలలో ఆనందాన్ని ఆత్మ విశ్వాసాన్ని నింపడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహించామని ఆమె అన్నారు. సభకు మహిళాభ్యుదయ సమితి అధ్యక్షురాలు తేళ్ళ అరుణ సభాధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా నగరంలోని ప్రముఖ వైద్యురాలు శ్రీమతి చాపల శాంతకుమారి, బొమ్మరిల్లు రాజ్యలక్ష్మి, ఏపి శాట్స్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎమ్ ప్రత్యూషలు పాల్గొనగా ప్రముఖ కవయిత్రి సింహాద్రి జ్యోతిర్మయి సభాసమన్వయం చేశారు. అన్ని రంగాల్లోనూ వేగంగా పురోభివృద్ధి సాధిస్తున్న మహిళలదే రేపటి భవిష్యత్తు అని, మహిళలు తమకుతాముగా స్వయం అభివృద్ధి సాధిస్తూ పురోగమిం చాలని వక్తలు ఆకాంక్షించారు. ప్రముఖ అభ్యుదయ గాయకుడు నూకతోటి శరత్ బాబు తాను స్వయంగా రాసిన మహిళా ఓ మహిళా అనే గేయాన్ని ఆలపించారు. కార్యక్రమాన్ని బీరం అరుణ పర్యవేక్షించగా కార్యక్రమంలో డాక్టర్ నూనె అంకమ్మ రావు, హరిశంకర్ మారేపల్లి సూర్యకుమారి, శాంతిలత, చెరుకూరి లక్ష్మి, రాజేశ్వరి, గుంటూరు శ్రీదేవి, కోలా అంజమ్మ, వి. శ్రాంతమ్మ, నాగమణి, శక్తిసదన్ మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

సంతమాగులూరు మేజర్‌న్యూస్: ప్రస్తుత తరుణంలో రైతులకు ప్రకృతి వ్యవసాయం లాభదాయకంగా ఉత్పత్తి ఖర్చు తగ్గించే విధంగా ఉంటుందని ఎంటి శిరీష అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని ఆమె తెలిపారు సంతమాగులూరు లో ప్రకృతి సిద్ధమైన చెట్ల బెరడులతో ఆకులతో ఆవు మూత్రంతో రసాయనిక ప్రకృతి వ్యవసాయంతో పంటలు పండించడం వల్ల రైతుకు ఖర్చు ఆదాతో పాటు దిగుబడి పెరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏంటి బాజీ నాగూర్ వలి హైమావతి రవణమ్మ రైతులు పాల్గొన్నారు

# నాటుసారా రహిత సమాజానికి కృషిచేయాలి

## మైలుచర్లలో గ్రామస్థులకు అవగాహన కల్పించిన అధికారులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని వి.బైలు పంచాయతీ పరిధిలో అటవీప్రాంతమైన మైలుచర్ల గ్రామాన్ని నాటుసారా రహిత గ్రామంగా తీర్చిదిద్ది నాటుసారా సమాజానికి సమన్వయంతో అందరూ కలిసికట్టుగా కృషిచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించాలని ఎన్ఫోర్సుమెంట్ ఇన్స్పెక్టర్ ఆర్.నరహరిరావు, కనిగిరి ఎక్సయిజ్ సిఐ విజయభాస్కరరావులు అన్నారు. శుక్రవారం మైలుచెర్ల గ్రామంలో నాటుసారా వలన జరిగే దుష్పరిణామాలు నష్టాలు ఆరోగ్యపరమైన సమస్యలు గురించి నవోదయం2 కింద మండల నాయకులతో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామానికి సమీపంలో అటవీప్రాంతంలో నాటుసారా తయారీకి వినియోగించే డ్రమ్ములను నాయకులతో కలిసి అధికారులు ద్వంసం చేశారు. అనంతరం గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు నరహరిరావు, విజయభాస్కరరావు, మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య), గ్రామపంచాయితీ మాజీ సర్పంచ్ ఎన్.సి.మాలకొండయ్య, కామనబోయిన వెంకటస్వామి(చెర్లోపల్లి సర్పంచ్), బి.వెంకటాద్రి, కె.వెంకటకొండయ్య, మహిళా పోలీస్, ఎక్సయిజ్ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎడమకల్లు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఎడమకల్లు గ్రామంలో స్థానిక గిద్దలూరు సీఐ జె.రామకోటయ్య ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను స్థానిక సిబ్బంది గ్రామంలోని ప్రధాన వీధుల వద్ద శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలో శ్రీ పట్టాభి రామస్వామి తిరునాళ్లలా జరుగుతున్న సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎటువంటి ప్రమాదాలు అసాంఘిక కార్యక్రమాలకు అవకాశం ఇవ్వకుండా వెంటనే అరికట్టే దానికి ముందుచూపుగా సీసీ కెమెరాలను ప్రధాన వీధుల వద్ద ఏర్పాటు చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో కంట్రోలింగ్ పాయింట్ అటాచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రజాప్రతినిధులు సిఐ రామకోటయ్యకు, ఏఎస్ఐ పవన్ కుమార్, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ గ్రామంలో తిరునాళ్ల సందర్భంగా పోలీసులు ఏర్పాటు చేసిన బందోబస్తు, భద్రత ఏర్పాట్ల పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# టైలర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుని పిల్లి వెంకట్రావు ఏకగ్రీవం



త్రిపురాంతకం, మేజర్ న్యూస్:మండలంలోని టైలర్స్ యూనియన్ అధ్యక్ష ఎన్నికల్లో పిల్లి వెంకటరావు ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మేడపి ఎంపీటీసీ సభ్యులు పాటిబండ్ల కృష్ణ ను టైలర్స్ యూనియన్ అధ్యక్షుడు పిల్లి వెంకట్రావు టైలర్స్ గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యులు కృష్ణ మాట్లాడుతూ తాను గతంలో టైలర్‌గా పనిచేశానని టైలర్ల జీవనస్థితిగతులు తనకు తెలుసునని అందుకు తాను ఎప్పుడు కూడా టైలర్లకు సహకారం అందించే దిశగా పనిచేస్తానని టైలర్‌ల కోసం వారి యూనియన్ కోసం తన సొంత నిధులతో స్థలాన్ని కొనుగోలు చేసి వారి యూనియన్‌కు బహుమానంగా ఇస్తానని ఆయన అన్నారు. 50మంది టైలర్ల యూనియన్ సభ్యులకు ఇళ్ల స్థలాలు అగ్రిమెంట్ చేసి ఆ పత్రాలను నిరుపేదలైన టైలర్లకు అందజేస్తానని కృష్ణ హామీ ఇచ్చారు టైలర్లకు నిత్యం ఎంతో కష్టపడి నాటి నేటి తరాల వారికి అనుగుణంగా సరికొత్త మోడల్స్‌లో బట్టలు కుట్టినప్పటికీ వారికి వచ్చే ఆదాయం ఒక పూట తిండి గడిస్తే మరొక పూట కుటుంబం జరిగే పరిస్థితి లేదని ఈ విషయాలన్నీ తాను టైలర్‌గా పని చేయబట్టి తనకు తెలుసునని తన గతాన్ని కూడా దాచుకోకుండా ఈ సందర్భంగా టైలర్ అందరికీ తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లి వెంకటరావు మాట్లాడుతూ టైలర్ల యూనియన్ సభ్యులకు 50 మందికి ఇంటి పట్టాలు ఎంపీటీసీ సభ్యులు కృష్ణ ద్వారా అందించడం జరిగితే తామంతా ఆజన్మాంతం కృష్ణ సహాయ సహకారాలను ఎన్నటికీ మరో లేవని వెంకట్రావు కొనియాడారు, ఈ కార్యక్రమంలో టైలర్లు యూనియన్ సభ్యులు షేక్ కరీముల్లా, సిహెచ్ వెంకటేశ్వర్లు, టీ.కోటి, జి.శ్రీను, నాసర్‌వలి, డి.చంటి, మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.